VELTHURU TELUGU DAILAY
# వెలుతురు
## తెలుగు దిన పత్రిక
హైదరాబాద్
ఆదివారం 10.05.2026
సంపుటి: 07 సంచిక: 337
పేజీలు: 12 వెల: రూ. 5/
Velthuru Newspaper
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA I ANDHRA PRADESH



## బెంగాల్ సీఎంగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం

- కోల్‌కతాలోని బ్రిగేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా కార్యక్రమం
- అసెంబ్లీ ఎన్నికల్లో 207 స్థానాలతో బీజేపీ ప్రభంజనం
- పదిహేనేళ్ల టీఎంసీ పాలనకు చరమగీతం
- దీదీని ఓడించి సీఎం పీఠాన్ని అధిరోహించిన సువేందు
- హాజరైన ప్రధాని మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు

2

# మోదీ కార్యక్రమాలకు రేవంత్‌కు ఇన్విటేషన్

**తెలంగాణలో పలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో పాల్గొననున్న ప్రధాని**

- ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం అధికారిక ఆహ్వానం
- హెచ్ఐసీసీ వేదికగా వర్చువల్‌గా పలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు
- కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను ప్రారంభించనున్న ప్రధాని
- గుడెబల్లూర్- మహబూబ్‌నగర్ నాలుగు వరుసల రహదారికి శంకుస్థాపన
- కాజీపేట-విజయవాడ మల్టీ ట్రాకింగ్ పనులకు శ్రీకారం
- జాతీయ రహదారుల శాఖ రీజినల్ ఆఫీసర్ కృష్ణప్రసాద్ చేత ఆహ్వానం
- కేంద్ర-రాష్ట్ర సమన్వయానికి కార్యక్రమం వేదిక కానున్నది
- తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్రం ఫోకస్

హైదరాబాద్ వెలుతురు మే 09:

తెలంగాణ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత రెడ్డిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆహ్వానించింది. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు సీఎంను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో తెలంగాణకు సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులను ..మిగతా 2లో





# ఓటమిని అంగీకరించిన మమత..

- ఎక్స్ (ట్విట్టర్)లో బయో అప్ డేట్
- 15, 16, 17వ ముఖ్యమంత్రిగానే ప్రస్తావన
- సీఎం హోదా తొలగించిన దీదీ
- బెంగాల్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ నిర్ణయం
- ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని మమత ఆరోపణలు
- రాజీనామాకు నిరాకరించిన తృణమూల్ అధినేత్రి
- అసెంబ్లీ గడువు ముగియడంతో గవర్నర్ రద్దు ప్రకటన
- కొత్త సీఎంగా సువేందు అధికారి ప్రమాణస్వీకారం

పశ్చిమ బెంగాల్ వెలుతురు మే 09:

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఎట్టకేలకు తన పరాజయాన్ని పరోక్షంగా అంగీకరించినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఆమె తన అధికారిక ఎక్స్ (ట్విటర్) బయోను మార్చడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటి వరకు తన ఎక్స్ ఖాతాలో 'పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి' అని పేర్కొంటూ వచ్చిన మమతా బెనర్జీ.. తాజాగా దానిని సవరించారు. కొత్త బయోలో 'అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక ఛైర్‌పర్సన్, పశ్చిమ బెంగాల్ ..మిగతా 2లో



# కాంగ్రెస్ అంటేనే కరప్షన్..!

- తుమ్మిడిహెట్టిపై అసత్య ప్రచారాలు..
- తుమ్మిడిహెట్టిపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు
- రూ.11 వేల కోట్ల పనులపై సీఎం వ్యాఖ్యలు అవాస్తవమని విమర్శ..
- ప్రభుత్వంలోనే మాటల్లో గందరగోళం ఉందని ఆక్షేపణ : హరీష్ రావు

హైదరాబాద్, మే 9 (వెలుతురు):

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు అంశంపై బీఆర్ఎస్ డిప్యూటి ఫ్లోర్ లీడర్ హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్‌కు మరో పేరని ఆరోపించిన ఆయన.. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. తుమ్మిడిహెట్టి వద్ద రూ.11 వేల కోట్ల పనులు జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి చెబుతుండటం పూర్తిగా అవాస్తవమని హరీష్ రావు విమర్శించారు. మరోవైపు ప్రాజెక్టుపై ఒప్పందం కుదిరిందని మంత్రులు చెబుతుండగా.. సీఎం మాత్రం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ..మిగతా 2లో



# సిగ్నల్ ఫ్రీ నగరంగా హైదరాబాద్

- తెలంగాణ రైజింగ్2047తో సమగ్రాభివృద్ధి
- సిగ్నల్ ఫ్రీ హైదరాబాద్‌కు కార్యాచరణ
- పట్టణీకరణ సవాళ్లకు ముందస్తు ప్రణాళికలు
- త్రీ లెవెల్ ట్రాఫిక్ వ్యవస్థపై దృష్టి
- మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ అభివృద్ధికి ప్రాధాన్యం
- మల్టీ లెవెల్ పార్కింగ్‌లతో ట్రాఫిక్ ఉపశమనం

వెలుతురు, హైదరాబాద్ మే 09:

ఆధునికీకరణ, వేగవంతమైన పట్టణీకరణ నేపథ్యంలో భవిష్యత్‌లో రాష్ట్రాలు మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను విస్తరించడంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి చేపట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం పాల్గొన్నారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి, భవిష్యత్ నగర ప్రణాళికలు, రవాణా వ్యవస్థల ఆధునికీకరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్‌ను సిగ్నల్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకెళ్తోందన్నారు. నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహన రద్దీ, ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ..మిగతా 2లో



# చంద్రబాబు, పవన్ నివాసాలకు మోడీ

**రేపువారం హైదరాబాద్‌కు రానున్న ప్రధాని నరేంద్ర మోదీ రూ.9,500 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**

- నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు.. కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహణ
- ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాసాలకు వెళ్లే అవకాశాలు
- తెలంగాణలో రూ.9,500 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- సింధు ఆసుపత్రిని దేశానికి అంకితం చేయనున్న ప్రధాని
- బీజేపీ భారీ ర్యాలీలో పాల్గొని ప్రసంగించనున్న మోదీ
- కేంద్ర-రాష్ట్ర రాజకీయాల్లో మోదీ టూర్‌కు ప్రాధాన్యం
- తెలంగాణలో పార్టీ బలోపేతంపై బీజేపీ ఫోకస్
- మోదీ పర్యటన నేపథ్యంలో నగరవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రత

హైదరాబాద్ వెలుతురు మే 09:

ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం హైదరాబాద్‌లో విస్తృత పర్యటన చేపట్టనున్నారు. ఈ పర్యటన రాజకీయంగానే కాకుండా అభివృద్ధి పరంగానూ ప్రాధాన్యత సంతరించుకుంది. ..మిగతా 2లో

## నెహ్రూ స్టేడియంలో విజయ్ ప్రమాణం



- మంత్రి పదవులు, పాలనలో భాగస్వామ్యంపై చర్చలు
- తమిళ రాజకీయాల్లో ముహూర్తాలకు ఉన్న ప్రత్యేక ప్రాధాన్యం
- సెంటిమెంట్స్ కంటే ప్రజలే ముఖ్యమని విజయ్ భావన
- అయినా వ్యక్తిగత జ్యోతిష్కుడి సూచనలు తీసుకుంటున్నారనే చర్చ
- కౌంటింగ్ రోజున విజయ్ ఇంటి వద్ద కనిపించిన రాధాన్
- కోలీవుడ్ సెలబ్రిటీలకు కూడా రాధాన్ సలహాలు
- రాజకీయ అరంగేట్రం నుంచి ప్రతి అడుగులోనూ జాగ్రత్తలు
- ప్రమాణ స్వీకార వేడుకపై అభిమానుల్లో భారీ అంచనాలు

2



2

# బీజేపీ ఏజెంట్లుగా దర్యాప్తు సంస్థలు

- ఆప్ అధినేత కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు
- మోదీని ఔరంగజేబుతో పోలుస్తూ సంచలన వ్యాఖ్యలు
- ఏజెన్సీల దుర్వినియోగం జరుగుతోందని విమర్శలు
- ఈడీ, సీబీఐలతో ప్రతిపక్షాలను విచ్ఛిన్నం చేస్తున్నారన్న కేజ్రీవాల్
- సంజీవ్ అరోరా నివాసంలో ఈడీ సోదాలు బెదిరింపు రాజకీయాలేనని వెల్లడి
- బీజేపీలో చేరికలే లక్ష్యంగా దాడులు



# విజయ్‌కు లైన్ క్లియర్

- ఎట్టకేలకు మద్దతు ఇచ్చిన వీసీకే
- టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు పరిస్థితి అనుకూలం
- వీసీకే మద్దతుతో 118కి చేరిన విజయ్ పార్టీ బలం

2



2

## ట్రంప్ మాస్టర్ ప్లాన్

- ఇరాన్‌కు అల్టిమేటం
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై కీలక ప్రకటన
- ఒప్పందం కుదరకపోతే కఠిన చర్యలు
- ఇరాన్ స్పందన కోసం ఎదురుచూపులు.
- ఇరాన్ రాజకీయ వ్యవస్థలో విభేదాలు
- మార్కో రూబియో సంచలన ఆరోపణలు
- ఇరాన్ ఓడరేవులపై ఆంక్షలు కొనసాగింపు
- ఇరాన్ నేతలు మాట మీద నిలబడరన్న ట్రంప్

# ఈ నెల12 నుంచి 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పని వేళలు

ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు
: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





2

# హైదరాబాద్ లో మోడీ సభ.. భారీగా ట్రాఫిక్ ఆంక్షలు

- 2 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు..
- మధ్యాహ్నం 1 గంట నుంచి ట్రాఫిక్ ఆంక్షలు
- పరేడ్ గ్రౌండ్ పరిసరాల్లో నేడు ట్రాఫిక్ ఆంక్షలు
- సభా ప్రాంగణంలోకి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులకు నో
- భారీ బందోబస్తుతో అప్రమత్తమైన హైదరాబాద్ పోలీసులు



హైదరాబాద్ వెలుతురు మే 09:

ప్రధానమంత్రి మోడీ పాల్గొననున్న భారీ బహిరంగ సభకు హైదరాబాద్ నగరం సిద్ధమైంది. నేడు(ఆదివారం) సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఈ సభకు లక్షలాది మంది హాజరయ్యే అవకాశం ఉండటంతో నగర యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేసింది. ముఖ్యంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రజల రాకపోకల విషయంలో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా పోలీసులు ..మిగతా 2లో

## మోదీ కార్యక్రమాలకు రేవంత్‌కు ఇన్విటేషన్

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. వరంగల్‌లో నిర్మితమైన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను దేశానికి అంకితం చేయనున్నారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలక మైలురాయిగా నిలవనుందని అధికారులు భావిస్తున్నారు. అలాగే హైదరాబాద్‌పనాజీ ఎకానమిక్ కారిడార్‌లో భాగమైన గుడెబల్లూర్‌మహబూబ్‌నగర్ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణ పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టుతో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వాణిజ్య కార్యకలాపాలకు ఊతం లభించనుందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఇక రైల్వే రంగానికి సంబంధించిన కాజీపేటవిజయవాడ మల్టీ ట్రాకింగ్ పనులను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ఈ పనులు పూర్తయితే రైల్వే రాకపోకలు వేగవంతమవడంతో పాటు సరుకు రవాణా సామర్థ్యం పెరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలంటూ కేంద్ర ప్రభుత్వం తరఫున జాతీయ రహదారుల శాఖ రీజినల్ ఆఫీసర్ కృష్ణప్రసాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానం అందించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం అవసరమని ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం. ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. హెచ్ఐసీసీ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టగా, కార్యక్రమానికి పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, అధికారులు హాజరుకానున్నారు.

## బీజేపీ ఏజెంట్లుగా దర్యాప్తు సంస్థలు

ఢిల్లీ వెలుతురు మే 09:

ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై మరోసారి యుద్ధం ప్రకటించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, దర్యాప్తు సంస్థలను రాజకీయ కక్ష సాధింపు చర్యలకు కేంద్రం వాడుకుంటోందని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం పంజాబ్ మంత్రి సంజీవ్ అరోరా నివాసం మరియు కార్యాలయాలపై ఈడీ దాడులు జరిగిన నేపథ్యంలో కేజ్రీవాల్ ఘాటుగా స్పందించారు. నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈడీ, సీబీఐ వంటి స్వయంప్రతిపత్తి గల సంస్థలు కేవలం ప్రతిపక్ష నేతలను బెదిరించడానికి, వారిని బలవంతంగా బీజేపీలో చేర్చుకోవడానికి సాధనాలుగా మారిపోయాయని ఆయన ఆరోపించారు. దేశంలో అవినీతిని అంతం చేయడం ఈ సంస్థల ఉద్దేశం కాదని, కేవలం ప్రతిపక్ష పార్టీలను బలహీనపరిచి అధికారాన్ని సుస్థిరం చేసుకోవడమే కేంద్ర ప్రభుత్వ అసలు ఎజెండా అని కేజ్రీవాల్ దుయ్యబట్టారు. సంజీవ్ అరోరాపై జరుగుతున్న చర్యలు కూడా ఆయనను లొంగదీసుకునే ప్రయత్నమేనని, అయితే పంజాబ్ బిడ్డలు ఎవరికీ తలవంచరని ఆయన స్పష్టం చేశారు. కేజ్రీవాల్ తన విమర్శల్లో గత పరిణామాలను ఉదాహరణలుగా చూపారు. గత నెలలో అశోక్ మిత్తల్ ఇంటిపై ఈడీ దాడులు జరిగిన మరుసటి రోజే ఆయనను బీజేపీ తీర్థం పుచ్చుకునేలా చేశారని, ఇది దర్యాప్తు సంస్థల నైతికతను ప్రశ్నార్థకం చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. అంటే దాడుల వెనుక ఉన్న అసలు కారణం అక్రమ ఆస్తుల వెలికితీత కాదని, కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని స్పష్టమవుతోందని పేర్కొన్నారు. సంజీవ్ అరోరా ఇంట్లో గతంలో కూడా సోదాలు జరిగాయని, ఆయన బీజేపీలో చేరడానికి నిరాకరించడం వల్లే ఇప్పుడు మళ్లీ అధికారులు వేధిస్తున్నారని కేజ్రీవాల్ వెల్లడించారు. పంజాబ్ రాష్ట్రంపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, బెంగాల్ ఎన్నికలు ముగిసిన వెంటనే

## ట్రంప్ మాస్టర్ ప్లాన్

అమెరికా వెలుతురు మే 09:

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అంతర్జాతీయ రాజకీయ వేదికపై తనదైన ముద్ర వేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను చల్లార్చే క్రమంలో ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ ఇరాన్ అమెరికా ప్రతిపాదించిన శాంతి ఒప్పందాలకు తలొగ్గకపోతే, హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకల భద్రత కోసం గతంలో చేపట్టిన 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' కార్యక్రమాన్ని మరింత కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈసారి దీనిని 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్ ప్లస్' పేరుతో లాంచ్ చేస్తామని, అంటే గతంలో కంటే రెట్టింపు ఆంక్షలు మరియు సైనిక నిఘా ఉంటుందని ట్రంప్ హెచ్చరించారు. వర్జీనియాలోని తన గోల్ఫ్ క్లబ్‌లో జరగనున్న విందుకు బయలుదేరే ముందు వైట్‌హౌస్ ప్రాంగణంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, ఇరాన్ నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇరాన్ ఓడరేవులపై నౌకాదళ దిగ్బంధనం కొనసాగుతోందని, పాకిస్థాన్ వంటి మిత్రదేశాల అభ్యర్థన మేరకు కొన్ని చర్యలను తాత్కాలికంగా నిలిపివేసినప్పటికీ, ఒప్పందం కుదరకపోతే మళ్లీ ఉక్కుపాదం మోపుతామని ట్రంప్ కుండబద్దలు కొట్టారు. మరోవైపు, పశ్చిమాసియా సంక్షోభాన్ని ముగించేందుకు అమెరికా పంపిన తుది ప్రతిపాదనపై ఇరాన్ ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం లేదా రాత్రి కల్లా సమాధానం ఇచ్చే అవకాశం ఉందని ట్రంప్ వెల్లడించారు. ఇరాన్ కావాలనే సమయాన్ని వృథా చేస్తోందా అన్న ప్రశ్నకు ఆయన నేరుగా సమాధానం చెప్పకపోయినప్పటికీ, త్వరలోనే వారి అసలు ఉద్దేశ్యం ఏంటో ప్రపంచానికి తెలుస్తుందని వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ అంటేనే కరప్షన్..!

(మొదటిపేజీ తరువాయి)

ఒప్పందం కుదిరేలా చూడాలని లేఖ రాశారని చెప్పడం ప్రభుత్వ వైఖరిలోని గందరగోళాన్ని బయటపెడుతోందన్నారు. 150 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన ఒప్పందం కుదరలేదని పేర్కొన్నారు. ప్రాజెక్టుపై ప్రభుత్వం రోజుకో మాట మాట్లాడుతోందని, కాంగ్రెస్‌కు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై చిత్తశుద్ధి లేదని హరీష్ రావు ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ అంశాన్ని ఉపయోగించు కుంటోందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న కాంగ్రెస్.. మహారాష్ట్రతో మంచి సంబంధాలు ఉన్నాయని చెప్తున్నా.. ఇప్పటి వరకూ ఎందుకు ఒప్పందం కుదుర్చుకోలేకపోయిందని ప్రశ్నించారు. గతంలో తట్టెడు మట్టి కూడా ఎత్తకుండా రూ.2300 కోట్ల బిల్లులు ఎత్తేశారని, మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేశారని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద మంత్రులు హడావిడి చేయడం తప్ప అసలు పనిలో పురోగతి కనిపించడం లేదని, 'పని తక్కువ..ప్రచారం ఎక్కువ' అన్నట్టుగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఎద్దేవా చేశారు. 30 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు కోసం ఏం చేసిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఈ నెల12 నుంచి 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పని వేళలు

హైదరాబాద్ వెలుతురు మే 09:

హైదరాబాద్ రాష్ట్రంలో భూముల ధరలను సవరించాలని, కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంతో రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి గారు అధికారులను ఆదేశించారు. అధిక రద్దీ ఉన్న చంపాపేట్, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్‌బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ ఆర్.ఓ, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు పని వేళలను ఈ నెల 12వ తేదీ నుంచి పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పదిహేను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో అవసరమైతే మరింత సమయాన్ని పెంచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

## హైదరాబాద్ లో మోడీ సభ.. భారీగా ట్రాఫిక్ ఆంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ సుమతి శనివారం కీలక వివరాలను వెల్లడించారు. ప్రధానమంత్రి సభ నేపథ్యంలో నగరవ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించినట్లు సీపీ తెలిపారు. సభను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు సుమారు 2,000 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇందులో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను మోహరించినట్లు పేర్కొన్నారు. సభా ప్రాంగణం చుట్టూ బహుళస్థాయి భద్రతా వ్యవస్థ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి హాజరవుతున్న నేపథ్యంలో భద్రతా పరంగా కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నట్లు సీపీ స్పష్టం చేశారు. సభా ప్రాంగణంలోకి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులు, అనుమానాస్పద వస్తువులు తీసుకురావడాన్ని పూర్తిగా నిషేధించినట్లు వెల్లడించారు. భద్రతా సిబ్బంది ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే సభా ప్రాంగణంలోకి అనుమతిస్తారని తెలిపారు. ప్రజలు పోలీసుల తనిఖీలకు సహకరించాలని కోరారు. సభ దృష్ట్యా నగరంలో ట్రాఫిక్ రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో రేపు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. సభకు వచ్చే వాహనాలు, వీఐపీ కాన్వాయ్‌ల రాకపోకల నేపథ్యంలో పలు కీలక మార్గాల్లో ట్రాఫిక్‌ను మళ్లించే అవకాశం ఉందని వెల్లడించారు. పరేడ్ గ్రౌండ్ వైపు వెళ్లే వాహనదారులు ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. ట్రాఫిక్ డైవర్షన్‌ల కారణంగా పలు ప్రాంతాల్లో వాహనాల రద్దీ ఏర్పడే అవకాశం ఉన్నందున అత్యవసర పనులు లేకపోతే ప్రజలు ఆ మార్గాలను నివారించాలని సూచించారు. ముఖ్యంగా కార్యాలయాలకు, రైల్వే స్టేషన్‌లకు, విమానాశ్రయానికి వెళ్లే వారు ముందుగానే ప్రయాణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కోరారు. సభకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా 12 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేసినట్లు సీపీ వెల్లడించారు. వాహనదారులు సులభంగా పార్కింగ్ కేంద్రాలను గుర్తించేందుకు అక్కడ క్యూ ఆర్ కోడ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొబైల్ ఫోన్ ద్వారా క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే పార్కింగ్ ప్రాంతాల వివరాలు, మార్గాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. .ఇక రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్క్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## బెంగాల్ సీఎంగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం

పశ్చిమ బెంగాల్ వెలుతురు మే 09:

పశ్చిమ బెంగాల్ రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. మూడు దశాబ్దాల కమ్యూనిస్టుల పాలనను, గత పదిహేనేళ్లుగా సాగుతున్న తృణమూల్ కాంగ్రెస్ ఏకఛత్రాధిపత్యాన్ని తుడిచిపెట్టేస్తూ భారతీయ జనతా పార్టీ బంగాల్ గడ్డపై తన జెండాను ఎగురవేసింది. శనివారం కోల్‌కతాలోని చారిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జనసందోహం మధ్య పశ్చిమ బెంగాల్ 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి అత్యంత వైభవంగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి ఆయనతో పదవీ స్వీకార ప్రమాణం చేయించారు. ఒకప్పుడు మమతా బెనర్జీకి కుడిభుజంగా ఉండి, ఆ తర్వాత ఆమెపైనే రాజకీయ యుద్ధం ప్రకటించిన సువేందు అధికారి, నేడు ఆమెనే ఓడించి ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకోవడం బెంగాల్ రాజకీయాల్లోనే అతిపెద్ద మలుపుగా పరిగణించవచ్చు. ఈ కార్యక్రమం కేవలం ఒక ప్రభుత్వ మార్పుగానే కాకుండా, బెంగాల్ సంస్కృతి, రాజకీయ పునరేకీకరణకు వేదికగా నిలిచింది. 1971 సంవత్సరం తర్వాత కలకత్తా పరిసర ప్రాంతాలకు చెందని వ్యక్తి ముఖ్యమంత్రి కావడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ అపూర్వ ఘట్టానికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా హాజరై నూతన ప్రభుత్వానికి తన మద్దతును ప్రకటించారు. ప్రమాణ స్వీకార వేదిక వద్దకు మోదీ, సువేందు అధికారి ఒకే వాహనంలో రావడం అక్కడికి తరలివచ్చిన లక్షలాది మంది కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. దారిపొడవునా ప్రధాని మోదీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ జనం నీరాజనాలు పలికారు.

## సిగ్నల్ ఫ్రీ నగరంగా హైదరాబాద్

(మొదటిపేజీ తరువాయి)

సాంప్రదాయ పద్ధతులు సరిపోవని పేర్కొన్నారు. రాబోయే దశాబ్దాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సమగ్ర రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం అండర్‌పాస్‌లు, సర్ఫేస్ రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్లతో కూడిన త్రీ లెవెల్ ట్రాఫిక్ మోడల్‌ను అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. కేవలం రోడ్ల విస్తరణతోనే ట్రాఫిక్ సమస్యలు తగ్గవని, రవాణా నిర్వహణలో సాంకేతికతతో కూడిన సమగ్ర ప్రణాళిక అవసరమని అభిప్రాయపడ్డారు. పట్టణ రవాణా వ్యవస్థను ఆధునికీకరించేందుకు మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మెట్రో రైలు, ఎంఎంటీఎస్, బస్సులు, ఫీడర్ సర్వీసులు, రోడ్డు రవాణా మధ్య సమన్వయం పెంచి ప్రజలకు వేగవంతమైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. భవిష్యత్‌లో ప్రజా రవాణా వినియోగాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో పెరుగుతున్న పార్కింగ్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని మల్టీ లెవెల్ పార్కింగ్ వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నామని సీఎం వివరించారు. వాణిజ్య ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, వ్యాపార కేంద్రాల్లో ఆధునిక పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయడం ద్వారా ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించే ప్రయత్నం జరుగుతోందన్నారు. నగరాభివృద్ధిలో పార్కింగ్ నిర్వహణ కూడా కీలక అంశమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిని దీర్ఘకాలిక దృష్టితో ప్రభుత్వం మూడు విభాగాలుగా విభజించిందని సీఎం తెలిపారు. 'క్యూర్, ప్యూర్, రేర్' పేర్లతో ప్రత్యేక అభివృద్ధి నమూనాను రూపొందించినట్లు చెప్పారు. ఔటర్ రింగురోడ్డు పరిధిలోని ప్రాంతాలను సర్వీస్ సెక్టార్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఐటీ, సేవారంగం, వ్యాపార కార్యకలాపాలకు అనుకూలంగా ఈ ప్రాంతాలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఓఆర్ఆర్ బయట, రీజినల్ రింగురోడ్డు లోపల ఉన్న ప్రాంతాలను తయారీ రంగానికి కేటాయించినట్లు సీఎం చెప్పారు. పరిశ్రమలు, తయారీ యూనిట్లు, లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి ఈ ప్రాంతాలను వినియోగించనున్నట్లు వివరించారు. దీంతో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ సమతుల్య అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్ వెలుపల ప్రాంతాలను వ్యవసాయ ఆధారిత అభివృద్ధికి కేటాయించినట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని రక్షిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ఈ ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఆహార భద్రత, వ్యవసాయ ఉత్పత్తి, గ్రామీణ ఉపాధి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి మార్గదర్శకంగా 'తెలంగాణ రైజింగ్ 2047' మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించినట్లు సీఎం వెల్లడించారు. పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, మౌలిక వసతులు, పర్యావరణ పరిరక్షణ, ఉపాధి కల్పన వంటి అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికను సిద్ధం చేసినట్లు వివరించారు. రాబోయే దశాబ్దాల్లో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పట్టణాభివృద్ధి అంశాలపై వివిధ సూచనలు చేశారు. నగరాల్లో మౌలిక వసతుల విస్తరణ, గృహనిర్మాణ ప్రణాళికలు, ప్రజా రవాణా అభివృద్ధి, స్మార్ట్ సిటీ విధానాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమన్వయంతో పని చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## చంద్రబాబు, పవన్ నివాసాలకు మోడీ

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్న ప్రధాని.. నగరంలో నిర్వహించనున్న బీజేపీ భారీ ర్యాలీలో కూడా పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరం మొత్తం భద్రతా వలయంలోకి వెళ్లింది. ప్రధాని పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు , ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివాసాలకు కూడా మోదీ వెళ్లే అవకాశమున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఈ రెండు ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు సమాచారం. ప్రధాని కాన్వాయ్ వెళ్లే మార్గాల్లో భద్రతా సిబ్బంది ట్రయల్ రన్ నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. హైదరాబాద్ పర్యటనకు ముందు ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా తన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. "ఆదివారం కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఉదయం 11 గంటలకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ స్థాపించి 45 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటాను. అనంతరం హైదరాబాద్ చేరుకుని సుమారు రూ.9,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తాను. తర్వాత సింధు ఆసుపత్రిని దేశానికి అంకితం చేస్తాను. సాయంత్రం నగరంలో నిర్వహించే బీజేపీ ర్యాలీలో ప్రసంగిస్తాను" అని పేర్కొన్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై బీజేపీ నేతలు భారీ స్థాయిలో ప్రచారం చేపట్టారు. ముఖ్యంగా రైల్వేలు, రహదారులు, పట్టణ మౌలిక వసతులు, ఆరోగ్య రంగాలకు సంబంధించిన పలు ప్రాజెక్టులకు మోదీ శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం. తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం పాత్రను ప్రజలకు వివరించేందుకు బీజేపీ ఈ పర్యటనను కీలకంగా ఉపయోగించుకోవాలని చూస్తోంది. ఇక సింధు ఆసుపత్రి ప్రారంభోత్సవం కూడా ఈ పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

## నెహ్రూ స్టేడియంలో విజయ్ ప్రమాణం

చెన్నై వెలుతురు మే 09:

తమిళనాడు రాజకీయాల్లో ప్రస్తుతం అత్యంత చర్చనీయాంశంగా మారింది టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం. సినీ రంగంలో అపారమైన క్రేజ్ సంపాదించిన విజయ్.. ఇప్పుడు రాజకీయాల్లోనూ తన ముద్ర వేయడానికి సిద్ధమవుతున్నారు. ఎన్నో రోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఉత్కంఠకు తెరపడేలా ఆదివారం ఆయన తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే చెన్నైలో ఏర్పాట్లు వేగంగా కొనసాగుతుండగా, అభిమానులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అయితే విజయ్ సీఎం కుర్చీ ఎక్కే ప్రక్రియ అంత సులభంగా జరగలేదనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ముఖ్యంగా టీవీకేకు మద్దతు ప్రకటించిన వీసీకే, కాంగ్రెస్ పార్టీలు ఎలాంటి షరతులు పెట్టాయన్న అంశం ఇప్పటికీ ఆసక్తికరంగానే మారింది. ప్రభుత్వం ఏర్పాటు విషయంలో మంత్రి పదవులు, పాలనలో భాగస్వామ్యం, కీలక నిర్ణయాల్లో భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చలు జరిగాయనే వార్తలు వస్తున్నప్పటికీ అధికారికంగా ఎలాంటి స్పష్టత రాలేదు. తమిళనాడు రాజకీయాల్లో ముహూర్తాలు, జ్యోతిష్యం, సెంటిమెంట్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. గతంలో పలువురు ముఖ్యమంత్రులు, అగ్రనేతలు కూడా ప్రమాణ స్వీకార సమయాలు, సభల తేదీలు, రాజకీయ నిర్ణయాల విషయంలో జ్యోతిష్య సూచనలు పాటించిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో విజయ్ కూడా అలాంటి సెంటిమెంట్స్‌ను ఫాలో అవుతారా..? అనే చర్చ ఇప్పుడు రాజకీయ, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే విజయ్ వ్యక్తిత్వాన్ని బాగా తెలిసిన వారు మాత్రం ఆయన సాధారణంగా ఇలాంటి సెంటిమెంట్స్‌ను ఎక్కువగా నమ్మరని చెబుతున్నారు. ప్రజల మద్దతు, రాజకీయ వ్యూహాలే ముఖ్యమని ఆయన భావిస్తారని అంటున్నారు. కానీ మరోవైపు విజయ్‌కు వ్యక్తిగతంగా ఒక జ్యోతిష్కుడు ఉన్నారనే వార్తలు కూడా వైరల్ అవుతున్నాయి. ఆయన పేరు రాధాన్. తమిళ సినీ, రాజకీయ వర్గాల్లో సెలబ్రిటీ ఆస్ట్రాలజర్‌గా రాధాన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని ప్రచారం సాగుతోంది. ప్రత్యేకంగా ఎన్నికల కౌంటింగ్ రోజున విజయ్ నివాసం వద్ద తొలుత కనిపించిన వ్యక్తి కూడా రాధానే కావడం ఈ చర్చలకు మరింత బలం చేకూర్చింది. ఆ రోజు ఉదయం నుంచి విజయ్ ఇంటి వద్ద రాజకీయ నాయకులు, పార్టీ నేతలు, అభిమానుల రాకపోకలు కొనసాగుతున్నప్పటికీ.. మీడియా కెమెరాల్లో మొదటగా కనిపించిన వ్యక్తిగా రాధాన్ నిలిచారు. దీంతో విజయ్ రాజకీయ నిర్ణయాల్లో ఆయన పాత్ర ఉందా..? అనే చర్చ మొదలైంది. కోలీవుడ్‌లో పలువురు ప్రముఖ నటులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు కూడా రాధాన్‌ను సంప్రదిస్తారని చెబుతుంటారు. ముఖ్యమైన సినిమాల రిలీజ్ డేట్లు, రాజకీయ కార్యక్రమాలు, వ్యక్తిగత నిర్ణయాల విషయంలో ఆయన సలహాలు తీసుకునేవారున్నారనే ప్రచారం గతంలోనూ వినిపించింది. ఇప్పుడు విజయ్ సీఎం ప్రమాణ స్వీకార వేళ మళ్లీ అదే అంశం హైలైట్ అవుతోంది. ఇదిలా ఉంటే, విజయ్ రాజకీయ ప్రయాణం మొదటి నుంచీ ప్రత్యేక శైలిలో సాగుతోంది. అభిమాన సంఘాల బలం, యువత మద్దతు, సోషల్ మీడియా ప్రభావం—all కలిసి ఆయనను వేగంగా రాజకీయ కేంద్రబిందువుగా మార్చాయి. సంప్రదాయ రాజకీయ నాయకుల తరహాలో కాకుండా కొత్త తరహా ప్రచారంతో ప్రజల్లోకి వెళ్లిన విజయ్.. ఇప్పుడు అధికారంలోకి రావడం తమిళ రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ప్రమాణ స్వీకార వేడుకను కూడా భారీ స్థాయిలో నిర్వహించేందుకు టీవీకే నేతలు సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. చెన్నైలోని ప్రధాన వేదిక వద్ద భారీ ఎల్ఈడి స్క్రీన్లు, అభిమానుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, భద్రతా చర్యలు చేపడుతున్నారని సమాచారం.

## విజయ్‌కు లైన్ క్లియర్

వెలుతురు, చెన్నై మే 09:

తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై నెలకొన్న ఉత్కంఠకు దాదాపు తెరపడిన పరిస్థితి కనిపిస్తోంది. ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి వరుసగా రాజకీయ మద్దతు పెరుగుతూ వస్తుండగా, తాజాగా వీసీకే (విడుదలై చిరుతైగల్ కట్చి) అధికారికంగా మద్దతు ప్రకటించడంతో రాజకీయ సమీకరణాలు మరింత స్పష్టతకు వచ్చాయి. వీసీకే అధినేత తిరుమావళవన్, టీవీకే పార్టీ నేత ఆదవ్ అర్జునకు లేఖ ద్వారా ఈ మద్దతును అధికారికంగా తెలియజేశారు. ఈ నిర్ణయంతో టీవీకే సంఖ్యాబలం మరింత పెరిగి మొత్తం 118 స్థానాలకు చేరినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం వంటి పార్టీల మద్దతు కూడా టీవీకేకు ఉన్న విషయం తెలిసిందే. ఎన్నికల అనంతరం వేగంగా మారిన రాజకీయ పరిస్థితులు మే 4న జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో ఊహించని మార్పులు చోటుచేసుకున్నాయి. నటుడు విజయ్ నాయకత్వంలోని టీవీకే పార్టీ అతి పెద్ద రాజకీయ శక్తిగా అవతరించినప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ మార్క్‌ను సాధించలేక కొద్దిగా వెనుకబడింది. ప్రారంభంలో టీవీకేకు 107 స్థానాల బలం ఉన్నట్లు ప్రకటించగా, అనంతరం కాంగ్రెస్ (5), వామపక్షాలు (సీపీఐ, సీపీఎం కలిపి 4) మద్దతు ఇవ్వడంతో ఆ సంఖ్య కొంత పెరిగింది.

## ఓటమిని అంగీకరించిన మమత..

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి (15, 16, 17వ విధానసభ)' అని పేర్కొన్నారు. ప్రస్తుతం సీఎం పదవిలో లేనన్న విషయాన్ని ఈ మార్పు ద్వారా ఆమె అంగీకరించినట్టేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం బెంగాల్‌లో రాజకీయ ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. భాజపా స్పష్టమైన మెజారిటీ సాధించినప్పటికీ.. ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని మమతా బెనర్జీ ఆరోపించారు. ఈవీఎంల పనితీరు, ఎన్నికల నిర్వహణపై సందేహాలు వ్యక్తం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని ఆమె పలుమార్లు పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలను పూర్తిగా అంగీకరించని దీదీ.. సీఎం పదవికి రాజీనామా చేసేందుకు కూడా తొలుత నిరాకరించారు. రాజకీయ అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్ర పరిపాలనపై ప్రభావం పడింది. ఇదే సమయంలో మే 7తో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ గడువు ముగియడంతో రాజ్యాంగపరమైన పరిణామాలు వేగంగా మారాయి. గవర్నర్ ఆర్.ఎన్.రవి అసెంబ్లీని రద్దు చేస్తున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేశారు. దీంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఇక భాజపా శాసనసభాపక్ష సమావేశంలో పార్టీ సీనియర్ నేత సువేందు అధికారి నాయకుడిగా ఎన్నికయ్యారు. అనంతరం ఆయన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భాజపా అగ్రనేతలు, ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.


ఛలో పరేడ్ గ్రౌండ్స్
జనాగ్రహ
లక్షలాది మందితో భారీ బహిరంగ సభ
తేది : 10-05-2026
మ ॥ 3-00 గం. లకు
సికింద్రబాద్
జన నాయకుడు ప్రధాని
శ్రీ నరేంద్ర మోదీ గారికి
ఘన స్వాగతం
కడారి కల్పన-ఐలయ్య యాదవ్
బి.జె.పి. అధ్యక్షులు, చౌటుప్పల మున్సిపాలిటి
RGB
955 390 5779
CHOUTUPPAL


ఛలో పరేడ్ గ్రౌండ్స్
బీజేపి భారీ బహిరంగ సభ
తేది:
మే 10, 2026
సమయం:
మం॥04గం॥లకు
స్థలం:
పరేడ్ గ్రౌండ్స్
సికింద్రాబాద్
చాడ ఆనిత రెడ్డి
బీజేవైఎం రాష్ట్ర నాయకురాలు


బీజేపి
ఛలో పరేడ్ గ్రౌండ్స్
బహిరంగ సభ
మే 10,2026, సా॥ 4.00 గం॥ లకు సికింద్రబాద్
మన ప్రియతమ
భారత ప్రధానమంత్రి:
శ్రీనరేంద్ర మోది గారికి
స్వాగతం పలికి సభను
విజయవంతం చేయగలరని మనవి
బత్తుల జంగయ్య గౌడ్
బిజెపి జిల్లా నాయకులు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..

## మూడు నెలల్లోపే దరఖాస్తుల కొలిక్కి





- క్లస్టర్ల వారీగా సమస్యల సేకరణ.. అక్కడికక్కడే పరిష్కారానికి ప్రాధాన్యత
- మే నెలాఖరు నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- తిరుమలాయపాలెం క్లస్టర్ ప్రజా దర్బార్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

తిరుమలాయపాలెం వెలుతురు మే 09:

ప్రజా దర్బార్‌లో స్వీకరించే ప్రతి దరఖాస్తును మూడు నెలల కాలపరిమితిలోపు పరిష్కరించేలా పక్కా కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం తిరుమలాయపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు నిర్వహించిన సభల్లో 14,700 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు, భూ సమస్యలు, పింఛన్లు, ఉచిత విద్యుత్ కోరుతూ వచ్చినవేనని పేర్కొన్నారు. తక్షణమే పరిష్కరించే వీలున్న వాటిని స్పాట్‌లోనే పూర్తి చేస్తున్నామని, మిగిలిన వాటిని మూడు నెలల గడువులోపే పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

### మే నెలాఖరు నుంచి రెండో విడత ఇళ్లు

ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని మంత్రి గుర్తు చేశారు. ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా లబ్ధిదారులైన మహిళల బ్యాంకు ఖాతాల్లోనే నేరుగా నిధులు జమ చేస్తూ పారదర్శకతకు పెద్దపీట వేశామన్నారు. మే నెలాఖరు నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.

### ధరణి చిక్కుముడులకు 'భూ భారతి'

గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ తెచ్చిన తప్పుల వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి విమర్శించారు. ఒకే సర్వే నంబర్‌లోని కొంత భూమి సేకరణ జరిగితే.. మొత్తం నంబర్‌ను నిషేధిత జాబితాలో పెట్టడం వంటి అవకతవకలను సరిదిద్దడానికే 'భూ భారతి' కార్యక్రమాన్ని తీసుకొచ్చామని వివరించారు. సాదా బైనామా దరఖాస్తులను పేదలకు న్యాయం జరిగేలా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### ధాన్యం కొనుగోళ్లపై భరోసా

రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని, వరితో పాటు మొక్కజొన్నను కూడా పూర్తిస్థాయిలో సేకరిస్తామని తెలిపారు. రైతును రాజును చేయడమే లక్ష్యంగా ఇప్పటికే రూ.2 లక్షల లోపు రుణమాఫీని అమలు చేశామని చెప్పారు. గతంలో రైతులపై బేడీలు వేసిన వారు నేడు కొనుగోలు కేంద్రాల వద్ద విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్, జిల్లా స్థాయి అధికారులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బానిసలరా లెండిరో... గుద్దిగుంజుకుందాంరో.....!

ఓ తెలుగు నేల తల్లీ! నీ కన్నబిడ్డల రోదనలు నీకు వినిపిస్తున్నాయా? నీ గుండె నెత్తురు పిండుకుతింటున్న వారెవరో నీకు తెలుసా? నీ పచ్చని పొలాల్లో చెమట చిందించే రైతు కన్నీరు, పట్నాల్లో ఉద్యోగం కోసం అరిగే నిరుద్యోగి కాళ్ళ చెప్పులు, ఆఖరికి ఆకలితో అలమటించే ముసలి ప్రాణం వీరందరి శ్రమను, ఆశలను దోచుకుంటున్న వారెవరో నీకు అర్థమవుతోందా?అవును, అది మరెవరో కాదు. మన పాలకులే! మన నేతలే! ఐదేళ్లకోసారి ప్రజాప్రతినిధులమని చెప్పుకుంటూ, రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, అధికార పీఠం ఎక్కగానే అహంకారంతో కళ్లు మూసుకుపోయే ఆ మోసగాళ్లే.బానిసత్వం అంటే పూర్వంలా గొలుసులతో బంధించడం కాదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, నేటికీ సామాన్య జనం రైతులు, కూలీలు, చిన్న వ్యాపారులు ఇంకా అదృశ్య బానిసలుగానే బతుకుతున్నారు. తేడా ఏమిటంటే, అప్పుడు తెల్లవారు పరిపాలించేవారు, ఇప్పుడు మన వాళ్ళలాగే కనిపించే వారే మనల్ని నిలువునా ముంచేస్తున్నారు. తెలుగు భాషలో తీయగా మాట్లాడుతూనే, తెలుగువారి వెన్నుపోటు పొడుస్తున్నారు.

ప్రతి నాయకుడూ అధికారంలోకి వచ్చేముందు ఒక రకమైన వేషం వేస్తాడు. ఎన్నికల సమయంలో మీ ఇంటి గుమ్మం ముందు నిలబడి, సాష్టాంగ నమస్కారం చేసే ఆ నాయకుడు, గెలిచిన తర్వాత కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడు. ఇది కేవలం రాజకీయం కాదు, ఇది పచ్చి మోసం.ఒక్కసారి ఆలోచించండి. ఒక రైతు తన పొలంలో వానాకాలం, చలికాలం అని తేడా లేకుండా కష్టపడతాడు. ప్రకృతి కన్నెర్ర చేసినా, కరెంటు కోతలు వేధించినా, చివరికి పండిన పంటకు మద్దతు ధర లేకపోయినా వంగిపోకుండా నిలబడతాడు. కానీ, అప్పుల ఊబిలో కూరుకుపోయి చివరకు ఆత్మహత్యే శరణ్యమనుకుంటాడు. మరోవైపు, అదే గ్రామం నుంచి గెలిచిన నాయకుడు ఐదేళ్లలో వందల కోట్ల ఆస్తులు ఎలా సంపాదిస్తున్నాడు? రైతు చెమట చుక్క విలువ పెరగదు కానీ, నాయకుడి కారు ధర మాత్రం కోట్లల్లో ఉంటుంది. ఇది దోపిడీ కాదా?నిరుద్యోగుల పరిస్థితి మరీ దారుణం. ఏళ్ళ తరబడి కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ, తల్లిదండ్రులు పంపే డబ్బుతో ఒక పూట తిని, మరో పూట పస్తులుంటూ చదువుకుంటారు. కానీ నోటిఫికేషన్లు రావు, వచ్చినా పేపర్ లీకేజీలు లేదా నాయకుల అనుచరులకే ఆ ఉద్యోగాలు అమ్ముడుపోతాయి. సామాన్యుడి ప్రతిభ కన్నా నాయకుడి పలుకుబడే అర్హతగా మారుతోంది.ఒక పేద తల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే అక్కడ డాక్టర్లు ఉండరు, మందులు ఉండవు, పడకలు అంతకన్నా ఉండవు. అపరిశుభ్రత రాజ్యమేలుతుంటుంది. కానీ, అదే ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకునే నాయకుడు మాత్రం చిన్న తలనొప్పి వచ్చినా విదేశాలకు వెళ్ళి కార్పొరేట్ వైద్యం చేయించుకుంటాడు. మన పన్నుల డబ్బుతో వారి ప్రాణాలు కాపాడుకుంటారు, మరి సామాన్యుడి ప్రాణానికి విలువ లేదా?మనం "గుద్దిగుంజుకుందాం" అన్నప్పుడు అది భౌతిక దాడి కాదు. అది ఒక ఆత్మీయ నిరసన, ఒక సామాజిక చైతన్యం. మన హక్కులను మనం నిలదీసి అడగడం. మన శ్రమను దోచుకునే వారిని గల్లా పట్టుకుని ప్రశ్నించడం. ఇక్కడ పెన్ను కత్తి కంటే గొప్పది, ఓటు తుపాకీ కంటే శక్తివంతమైనది. మనం ఎందుకు నిద్రపోతున్నాం? ఎందుకంటే పాలకులు మనల్ని ఉచితాల మత్తులో ముంచుతున్నారు. ఫ్రీ బియ్యం, ఫ్రీ గ్యాస్, ఫ్రీ బస్సు వంటి పథకాలు ఇస్తూ, మన ఆత్మగౌరవాన్ని కొనేస్తున్నారు. నిజానికి ఇవి ఉచితాలు కావు, మనమే కడుతున్న పన్నుల సొమ్ము. ఒక చేత్తో పన్నుల రూపంలో వేల రూపాయలు వసూలు చేసి, మరో చేత్తో వంద రూపాయల పథకాన్ని ఇచ్చి "మేము గొప్ప పనులు చేస్తున్నాం" అని డబ్బా కొట్టుకుంటున్నారు.తెలుగు నేల పోరాటాలకు పురిటిగడ్డ. అల్లూరి సీతారామరాజు తెల్లదొరల గుండెల్లో నిద్రపోయాడు. తెలంగాణ సాయుధ పోరాటంలో సామాన్య మహిళలు కూడా గడీల పాలనను గడగడలాడించారు. శ్రీకాకుళం రైతాంగ పోరాటం హక్కుల కోసం ఎలా నిలబడాలో నేర్పింది. నేటి కాలంలో మనం తుపాకులు పట్టాల్సిన అవసరం లేదు. కేవలం సత్యాన్ని నమ్మి, ఐక్యంగా నిలబడితే చాలు. మన గొంతు ఒకటైనప్పుడు ఏ వ్యవస్థైనా తలొగ్గక తప్పదు.మీరు ప్రశ్నించడం నేర్చుకోండి మీ వార్డు మెంబర్ నుంచి ఎంపీ వరకు, మీ గ్రామానికి వారు ఏం చేశారో అడగండి. ఆర్టీఐ (సమాచార హక్కు చట్టం) ఉపయోగించండి. నిధులు ఎక్కడ ఖర్చవుతున్నాయో తెలుసుకోండి. ఉన్న ఓటును అమ్ముకోకండి ఎన్నికల ముందు ఇచ్చే వెయ్యి, రెండు వేల రూపాయలు మీ ఐదేళ్ల భవిష్యత్తును కాలరాస్తాయి. ఆ డబ్బు మీ బిడ్డల విద్యను, మీ ఆరోగ్యాన్ని అమ్మేసినట్టే. నోటుకు లొంగని ఓటే నిజమైన ప్రజాస్వామ్య ఆయుధం. అందరు సంఘటితమవ్వండి కులాలు, మతాల పేరుతో నాయకులు మనల్ని విడదీస్తారు. కానీ పేదరికానికి కులం లేదు, ఆకలికి మతం లేదు. రైతులు, కార్మికులు, యువత ఒక్క తాటిపైకి వస్తేనే నాయకులలో వణుకు పుడుతుంది. నేడు ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంది. మీ గ్రామంలో రోడ్డు బాగోకపోయినా, స్కూల్లో టీచర్ రాకపోయినా వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టండి. సామూహిక నిరసనను డిజిటల్ వేదికలపై చూపండి.మనం ఎవరికీ శత్రువులం కాదు. మనం కేవలం న్యాయం కోరుతున్నాం. మన పన్నుల డబ్బుతో నాణ్యమైన రోడ్లు ఉండాలి. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ఉండాలి. ఆసుపత్రుల్లో పేదవాడికి ఉచితంగా వైద్యం అందాలి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. రైతు పండించిన ప్రతి గింజకూ సరైన ధర దక్కాలి. ఇవి కోరడం నేరం కాదు, ఇది మన హక్కు!ఓ తెలుగు సోదరుడా! సోదరీ! ఇకనైనా నీ కళ్ళు విప్పి చూడు. నీ మౌనం పాలకులకు బలం. నీ భయం వారికి పెట్టుబడి. "బానిసలరా లెండిరో" అన్న పిలుపు నిన్ను అవమానించడానికి కాదు, నీలోని శక్తిని గుర్తు చేయడానికి. మనం బానిసలుగా పుట్టలేదు, పాలకుల పాదాల చెంత పడి ఉండటానికి అంతకన్నా పుట్టలేదు."గుద్దిగుంజుకుందాముర్రో" అంటే మన గౌరవాన్ని మనం తిరిగి తెచ్చుకోవడం. ఎవరూ మనకు హక్కులను పళ్ళెంలో పెట్టి ఇవ్వరు. మనం అడిగి తీసుకోవాలి, పోరాడి సాధించుకోవాలి. ఈ నేల మనది, ఈ దేశం మనది, ఈ సంపద మనది. మరి దానిపై అధికారం కూడా మనదే కావాలి.లెండి! చైతన్యవంతులు కండి! రేపటి సుందర ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నిర్మాణం మన చేతుల్లోనే ఉంది. ప్రజాస్వామ్యం అంటే ప్రజల కోసం ప్రజలే నడిపే పాలన. ఆ పాలనను నిజం చేద్దాం.



(తన పాటతో ప్రజల గుండెల్లో చైతన్యాన్ని రగిలించి, 'బానిసలరా లెండిరో' అని నినదించిన ప్రజా యుద్ధనౌక గద్దర్ గారికి అక్షర నివాళి! )

**జై హింద్! జై తెలుగు తల్లి!**



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి శాలువలతో ఘనంగా సన్మానం



- సన్మానించిన ఐకెపి ఏపీఎంలు సిసి లు డ్వాక్రాసఘుంల మహిళలు
- మహిళలను కోటీశ్వరులను చేయటమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం వెలుతురు మే 09:

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల యాచారం అబ్దుల్లాపూర్ మెట్ మండలాల ఐకెపిఏపిఎం లు సి సిలు మహిళా సంఘాల ప్రతినిధులు ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఆనాటి ఇందిరమ్మ ఆలోచన నేడు తెలంగాణలో సరికొత్తచరి త్ర గ్రామీణ మహిళల కళ్లలో వెలుగులునింపుతున్నామన్న రుణపరిమితి రూ10లక్షలకు పెంచటం పై మహిళాసంఘాల కృతజ్ఞతలు ఐకేపీ ఏపీఎంలు సీసీలుమహిళాసంఘాలు ఆర్థికంగా మహిళలు తిరుగు లేనిశక్తిగా మారే నిర్ణయంగాహర్షంఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారె డ్డి మాట్లాడుతూ 4దశాబ్దాల క్రితం మహిళా సాధికారత కోసం ఇంది రాగాంధీ వేసిన బీజంనేడు తె లంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే మహావృక్షం గా మారుతోందని మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పరిమితి రూ 10 లక్షలకు పెంచటంపట్ల హర్షం వ్యక్తంచేశారు గతంలో 5లక్షల రుణపరి మితితో కేవలం చిన్నపాటి పొదుపుకే పరిమిత మయ్యేందని దానిని రెట్టింపు చే యటం మహిళ లను ఆర్థికంగా తిరుగులేని శక్తిగా ఎదిగేందుకు తోడ్పడుతుందని వారు వివరించా రు గ్రామీణ మహిళల కళ్లలో వెలుగు చూసేందుకు ఆనాడు ఇందిరాగాంధీ మదిలో పుట్టిన డ్వాక్రా వ్యవస్థ తర్వాత పీవీ బలోపేతం చేయగారేవంత్ రెడ్డి హయాంలో నేడు తెలంగాణ గడ్డపై సరికొత్త చరిత్రను లిఖిస్తోందని ఎమ్మెల్యే చెప్పారు ప్ర భుత్వ నిర్ణయం అంకెల గారడీ కాదనిఅతివల ఆత్మ గౌరవంఆర్థిక స్వేచ్ఛకు అసలైన హామీగా అభివర్ణించారు ఈ అవకాశాన్ని మహిళలంతా సద్వి నియోగం చేసుకునిరైజింగ్ తెలంగాణలో భాగ స్వామ్యం కావాలని సూచించారు ఈకార్య క్రమంలో ఏపీఎంలు ఐకెపి లు సి సి లు డ్వాక్రా సంఘాల మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు

## మంచాలలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో వేయించిన బోర్లు



- మోటార్ స్విచ్ ఆన్ చేసి నీటిని ప్రారంభించిన మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఉప సర్పంచ్ పందుల లింగంగౌడ్

మంచాల వెలుతురు మే 09:

మంచాల మండలం మంచాల గ్రామంలో ప్ర జలకు నీటి సమస్య ఉన్నది అని గ్రామసర్పంచ్ ఏర్పు ల మానస వినయ్ కొన్ని రోజుల క్రితం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డిగారిని కలిసి నీటి సమ స్య చెప్పటంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో బోర్లు వే యించడం జరిగింది గ్రామ ప్రజల నీటి సమస్యలు తీర్చటానికి బోరు మోటర్ ఏర్పాటు చేసి స్విచ్ ఆన్ చేసి నీటిని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఉపసర్పంచ్ పందుల లిం గంగౌడ్ వార్డు సభ్యులు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ వేసవికాలంలో మంచాల గ్రామ ప్రజలకు నీటి కష్టాలు తీర్చడానికి బోర్లు వేయించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామపంచాయతీ పాలకమండలి ప్రజలు ఈకా ర్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గ్యార జంగయ్య బాబయ్య పారిజాత కాంగ్రెస్ పార్టీ మంచాల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ గ్యార జంగయ్య ఏర్పుల నరసింహ గ్రామస్తులు రావుల వెంక టే ష్ చీరా ఐలయ్య చీర నరసింహ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ గ్రామపంచాయతీ సిబ్బందితది తరులు పాల్గొన్నారు

## మైనారిటీ నాయకుల బహుకరణ వేళ, మతసామరస్యం వెల్లి విరిసిన వేళ



కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి మే 09:

హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కి చిరు కానుకను బహుకరించిన మైనారిటీ నాయకులు. శనివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 గాజుల రామారం డివిజన్ సుభాష్ చంద్ర బోస్ నగర్ కి చెందిన మైనార్టీ నాయకులు ఫయాజ్ బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి హనుమాన్ జయంతిని పురస్కరిం చుకొని తాను స్వయంగా రూపొందించిన హనుమాన్ చిత్రపటాన్ని ఎమ్మెల్యే కి బహు కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఏసీఈ చరిత్ర సృష్టించింది

## గ్రాండ్ సక్సెస్ మీట్‌లో చైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాసరావు








సరూర్ నగర్, వెలుతురు 09 మే:

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో ఐఏసీఈ సంస్థ చరిత్ర సృష్టించిందని ఆ సంస్థ చైర్మన్ మైండ్ క్యాలిక్యులేషన్ వినయ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం సరూర్ నగర్‌లో నిర్వహించిన ఐఏసీఈ గ్రాండ్ సక్సెస్ మీట్-2026 కార్యక్ర మం ఘనంగా జరిగింది.
ఐఏసీఈ ఎస్ఎస్‌సీ సీజీఎల్-2025 ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. వారికి బొకేలు, మెమెంటోలు, పారితోషకాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఎస్ఎస్‌సీ సీజీఎల్‌పై అవగా హన చాలా తక్కువగా ఉండేదన్నారు. అలాంటి పరిస్థితుల్లో గత 12 సంవత్సరాలుగా తెలుగు విద్యార్థులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల వైపు నడి పిస్తూ ఐఏసీఈ అద్భుత ఫలితాలు సాధిస్తోందని తెలిపారు. సరైన మార్గదర్శకం, క్రమశిక్షణ, నా ణ్యమైన శిక్షణతో విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్నారని పేర్కొన్నారు. డైరెక్టర్ శ్రీని వాసరావు మాట్లాడుతూ ముఖ్యంగా 2025 సం వత్సరంలో ఆల్ ఇండియా 54, 59, 72, 120, 287, 324, 349 తదితర ర్యాంకులు సాధించి విద్యార్థులు ప్రతిభ చాటడంతో సంస్థ దేశవ్యా ప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. సౌత్ ఇండియాలో ఐఏసీఈ ప్రభంజనం సృష్టించింద ని తెలిపారు. కోచింగ్ ద్వారానే అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలు సాధింపజేసిన సంస్థగా ఐఏసీఈ నిలిచిందన్నారు. ఐదు ఎకరాల విస్తీర్ణంలో రెసిడెన్షియల్ క్యాంపస్ ఏర్పాటు చేసి అత్యు త్తమ శిక్షణ అందించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని చెప్పారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారం తోనే ఈ స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు. సంస్థలో చదివిన విద్యార్థులు తెలంగాణ, ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రాలకే కాకుండా దేశవ్యాప్తంగా అనేక ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. వారి విజయాలను స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది విద్యార్థులు ముందుకు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థు లు, తల్లిదండ్రులు, అధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగులకు అండగా మహావీర్ క్యాన్సర్ కేర్ ఫౌండేషన్

- తక్కువ ధరల్లో నాణ్యమైన మందులు అందిస్తున్న "ఎ న్యూ హోప్" ఫార్మసీ
- ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఊరటనిస్తున్న సేవా కార్యక్రమం

కాప్రా, మే 9 (వెలుతురు):

క్యాన్సర్‌తో పోరాడుతున్న రోగులకు ఆర్థిక భారం తగ్గిస్తూ, ఆశాకిరణంగా నిలుస్తోంది మహావీర్ క్యాన్సర్ కేర్ ఫౌండేషన్. క్యాన్సర్ బాధితులకు తక్కువ ధరల్లో నాణ్యమైన మందులు అందిం చాలనే లక్ష్యంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక చారిటబుల్ ట్రస్ట్ ఫార్మసీ సేవలను ప్రారంభించి నట్లు నిర్వాహకులు తెలిపారు. "ఎ న్యూ హోప్" పేరుతో నిర్వహిస్తున్న ఈ ఫార్మసీ ద్వారా క్యాన్స ర్‌కు అవసరమైన మందులను తయారీ సంస్థల నుంచి నేరుగా సేకరించి, ఎలాంటి లాభాపేక్ష లేకుండా రోగులకు అందిస్తున్నట్లు వెల్లడిం చారు. క్యాన్సర్ చికిత్సలో ఆసుపత్రి ఖర్చులతో పాటు మందుల వ్యయం కూడా కుటుంబాలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతున్న నేపథ్యంలో, ఈ సేవలు ఎంతో ఉపయోగపడతాయని నిర్వా హకులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెను కబడిన కుటుంబాలకు చెందిన రోగులు, దీర్ఘకా లిక చికిత్స పొందుతున్న క్యాన్సర్ బాధితులు ఈ ఫార్మసీ సేవలను వినియోగించుకోవచ్చన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో క్యాన్సర్ మందుల ధరలు అధికంగా ఉండటంతో అనేక మంది రోగులు చికిత్సను కొనసాగించలేక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని, అలాంటి వారికి ఈ చారిటబు ల్ ఫార్మసీ ద్వారా పెద్దఎత్తున ఉపశమనం కలు గుతుందని తెలిపారు. రోగుల ఆరోగ్యం, వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సేవా దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగి స్తున్నామని చెప్పారు. హైదరాబాద్ నగరంలోని ఎసామియా బజార్ ప్రాంతంలో మహావీర్ క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ ఫార్మసీ ఏర్పాటు చేయ బడిందని, అవసరమైన ప్రతి క్యాన్సర్ రోగికి అందుబాటులో సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. భవి ష్యత్తులో మరిన్ని ప్రాంతాలకు ఈ సేవలను విస్తరించే ఆలోచనలో ఉన్నట్లు పేర్కొన్నారు. సమాజంలో సేవా భావంతో ముందుకు వచ్చి ప్రజలకు సహాయం చేయడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని, క్యాన్సర్ బాధితులకు మానసిక ధైర్యం, ఆర్థిక ఊరటనివ్వడం ద్వారా వారి జీవి తాల్లో కొత్త ఆశను నింపాలనుకుంటున్నామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.






### ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా నాయకులు, బిఎల్ఏలు అప్రమత్తతో పనిచేయాలి : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్.



కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి)మే 09:

బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 127 రంగారెడ్డి నగర్ డివిజన్ లోని ఆదర్శ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో Special intensive Revision (SIR) పై నిర్వహిం చిన రంగారెడ్డి నగర్ డివిజన్ కు చెందిన నాయకుల, బిఎల్ఏ ల అవగాహన సదస్సు కార్యక్రమానికి బిఆర్ఎ స్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరై Special intensive Revision (SIR) కార్య క్రమనిర్వాహణ,పాటించవలసిననియమ,నిబంధనలు, సర్ కార్యక్రమ ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....2002 జనాభా ప్రాతిపదికన ఎన్నికల సంఘం అద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ SIR కార్యక్రమంలో నిజమైన ఓటర్లను గుర్తించడంతో పాటు, డూప్లికేట్ ఓట్లు, పర్మినెంట్ మైగ్రేటెడ్ ఓట్లు, అసలు మనుషులు లేని పేర్లతో ఉన్న ఓట్లను గుర్తించ డం, కుటుంబ సభ్యుల ఓట్లను మ్యాపింగ్ చేయడం, కొత్త ఓటర్లను చేర్చడం, ఇంకా ఏమైనా చేర్పులు, మార్పులు ఉంటే వాటిని సరిదిద్దేలా నాయకులు, బి ఎల్ఏలు, సంక్షేమ సంఘాల నాయకులు, సీనియర్ సిటిజన్స్, యువత ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలను చైతన్య పరుస్తూ అధికారులను సమన్వయ పరుచుకుం టూ సర్ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలనే లా పనిచేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా నాయకులు, బిఎల్ఏలు అప్రమత్తతో పనిచేయాలన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో బిఆ ర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతంకై చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, నూతన కమిటీల నియామకంతో పాటు పార్టీ బలోపేతానికి మరింత ప్రజల్లోకి ఎలా దూసుకువెళ్లాలనే చేపట్టవల సిన కార్యాచరణను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, మాజీ డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులు, మహిళా నాయకురా ళ్లు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొ న్నారు.

### హెచ్ఎంటి హిందూ దేవాలయంలో జరిగిన హనుమాన్ మహా పూజలో పాల్గొన్న

## మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతిని- ధి మే 09:

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శనివారం హెచ్ఎంటి హిందూ దేవా లయంలో నిర్వహించిన హనుమాన్ మహా పూజ కార్యక్రమంలో పాల్గొని ఆ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఆ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆ స్వామివారి దివ్య ఆశీస్సులు కృపా కటాక్షాలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం హనుమాన్ మహా పూజ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి నా స్వామి వారు తీర్థప్రసాదాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలదార స్వాములు దిలీప్ గౌడ్, నాగరాజు గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో హనుమాన్ మాలధర స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు..

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు నేడు జరిగే బహిరంగ సభలో సమాధానం చెప్పాలి

- **తాటికొండ విక్రమ్ గౌడ్ జాతీయ అధ్యక్షుడు బీసీ విద్యార్థి సంఘం**
- **వి. హనుమంతరావు అంబర్పేట్ తన నివాసంలో చేపట్టిన అమరణ నిరాహార దీక్షకు పూర్తి మద్దతు ప్రకటించిన: తాటికొండ విక్రమ్ గౌడ్**





హైదరాబాద్ వెలుతురు మే 09:

బీసీ జనగణనలో కుల గణనను తప్పనిసరిగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ బిసి శాఖ సలహాదారుడు వి. హనుమంతరావు గారు చేపట్టిన అమరణ నిరాహార దీక్షకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న గారితో కలిసి బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ పూర్తి మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో బీసీ (Backward Classes) కుటుంబాల పూర్తి వివరాలు నమోదు చేసి, కుల గణనను పారదర్శకంగా నిర్వహించడం సామాజిక న్యాయం కోసం అత్యంత అవసరమని తెలిపారు.

ఆదివారం హైదరాబాద్‌కు రానున్న దేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు బీసీ సమాజానికి సంబంధించిన ఈ కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**ప్రధాన మంత్రి మోడీ గారికి బీసీ సమాజం తరపున 10 ప్రశ్నలు:**

- 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే జనగణనలో బీసీ కుల గణన ఎందుకు నిర్వహించడం లేదు?
- 2026 ఏప్రిల్ 1 నుంచి అమలుకానున్న డిలిమిటేషన్ ప్రక్రియలో బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తారా?
- మున్సిపల్, జిల్లా పరిషత్ తదితర స్థానిక సంస్థల్లో బీసీలకు పూర్తి స్థాయి రిజర్వేషన్లు ఎందుకు అమలు కావడం లేదు?
- బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందా?
- బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎప్పుడు తొలగిస్తారు?
- గత 11 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల్లో బీసీలకు ఎంత మేర అవకాశాలు కల్పించారు?
- రూ.80 లక్షల కోట్లకు పైగా బ్యాంకు రుణాల్లో బీసీల వాటా ఎందుకు తక్కువగా ఉంది?
- ఈడబ్ల్యూఎస్ (EWS) రిజర్వేషన్ల మాదిరిగా బీసీలకు ప్రత్యేక ఆర్థిక, విద్యా ప్రాధాన్యత ఎందుకు ఇవ్వడం లేదు?
- పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసనసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయడం లేదు?
- మండల్ కమిషన్ సిఫార్సులను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు వెనుకడుగు వేస్తోంది?
- దేశ జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని విక్రమ్ గౌడ్ పేర్కొన్నారు.

బీసీలకు నిజమైన సామాజిక న్యాయం జరగాలంటే కుల గణన తప్పనిసరి అని, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు

## బీసీ కులగణన దీక్షకు జేఏసీ సంఘీభావం ప్రకటింపు







- **జనగణనలో బీసీ కులగణన చేయాలని ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు కి సంఘీభావం ప్రకటించిన బిసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**

హైదరాబాద్ వెలుతురు మే 09:

జనగణనలో బీసీలను కూడా లెక్కించాలని కోరుతూ ఈరోజు హైదరాబాదులోని అంబర్పేటలోనీ తన నివాసంలో పిసిసి మాజీ అధ్యక్షులు ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు గారు చేస్తున్నటువంటి ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటించిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పాల్గొని మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ జనాభాలో 60 శాతం పైగా ఉన్నటువంటి బీసీల న్యాయమైన డిమాండ్లను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వానికి మనసొప్పడం లేదని రాత్రికి రాత్రి ఆగమేఘాల మీద అగ్రకులాలకు రిజర్వేషన్ల పేరుతో 10 శాతం రిజర్వేషన్లు తెచ్చినటువంటి కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదు.ఒక బిసి ప్రధాని అయి ఉండి బీసీలకు న్యాయం చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి గుంటి మహేష్ ఉన్నారు.

# “జై శ్రీరామ్ లక్ష కోటి నామ జప మహాయజ్ఞం”

### సంకల్పానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ద్వారా ప్రధాన మంత్రికి వినతి

హైదరాబాద్ వెలుతురు మే 09:

“విశ్వ కళ్యాణార్థం - సర్వే జనాః సుఖినోభవంతు” అనే మహోన్నత సంకల్ప నినాదంతో దేశవ్యాప్తంగా ప్రతి శ్రీరామాలయంలో భక్తులచే “జై శ్రీరామ్ లక్ష కోటి నామ జప మహాయజ్ఞం” నిర్వహించేందుకు విశ్వభక్తి సేవా ప్రచార్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో సన్నాహాలు జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.



ఈ దైవిక, ఆధ్యాత్మిక మహా సంకల్ప కార్యక్రమాన్ని దేశ ప్రజలకు చేరవేసే విధంగా, హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌కు విచ్చేయనున్న భారత ప్రధాన మంత్రి గకి ఈ విషయాన్ని తెలియజేసి, శ్రీరామ భక్తులకు ఒక ఆధ్యాత్మిక సందేశం అందించాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ద్వారా వినయపూర్వకంగా విజ్ఞప్తి చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

భక్తి, శాంతి, మానవతా విలువలు, ధార్మిక చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందించడమే ఈ మహాయజ్ఞం ప్రధాన లక్ష్యమని తెలిపారు. దేశవ్యాప్తంగా కోట్లాది శ్రీరామ భక్తులను ఒకే జప నామాన్ని ఏకం చేసే ఈ కార్యక్రమానికి ప్రజలందరి ఆశీస్సులు, సహకారం అవసరమని కోరారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి కి వినతిపత్రం అందజేసి, మహాయజ్ఞం విజయవంతం కావడానికి ఆశీస్సులు అందించాలని కోరినట్లు తెలిపారు.

నిస్వార్థ మహా సంకల్పకులు, విశ్వ భక్తి సేవా ప్రచార్, శ్రీ స్వామి ఓం స్వరూప్ గురూజీ, (కార్యనిర్వాహకులు),
పి. దుర్గాభవాని, (ఫ్రీలాన్స్ సీనియర్ జర్నలిస్ట్), విజయ సంకల్పం ప్రసాద్ (జర్నలిస్ట్) పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రహిత నగరంగా హైదరాబాద్



- **హైదరాబాద్ ను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నగరంగా తీర్చిదిద్దుతున్నాం**
- **CURE–PURE–RARE మోడల్‌తో తెలంగాణ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు**
- **ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లు, మల్టీ లెవెల్ పార్కింగ్లు**
- **మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు దేశంలోనే విప్లవాత్మక కార్యక్రమం**
- **కాలుష్య నియంత్రణకు ఈవీ బస్సులు, ఆటోలకు ఉచిత రెట్రో ఫిట్టింగ్**
- **పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం**

హైదరాబాద్, మే 9 (వెలుతురు):

ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ (CURE) మొత్తంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తూ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఆధునీకరణ, నగరీకరణతో సమీప భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లు, వాటిని అధిగమించడానికి ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి సమావేశంలో సవివరంగా ఆవిష్కరించారు.ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు ఇతర సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పెరుగుతున్న నగరీకరణ వల్ల సమీప భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి చెబుతూ, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.

“హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. కీలకమైన ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, ఉపరితల రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్‌ల వంటి మూడు విధానాల్లో ట్రాఫిక్‌కు సులభతరమైన రవాణా మార్గాలను కల్పించే విధానాన్ని ఎంచుకున్నాం. ట్రాఫిక్ నియంత్రణ కోసం కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే చేపడితే సరిపోదు. బహుళ విధానాల్లో రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నాం” అని వివరించారు.

“తెలంగాణ రాష్ట్రాన్ని CURE, PURE, RARE విభాగాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించాం. ప్రధానంగా ఔటర్ రింగ్ రోడ్డు లోపలి కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (CURE) ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్‌గా గుర్తించాం. ఓఆర్ఆర్ బయట నుంచి రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న పెరి అర్బన్ రీజియన్ ఎకానమి (PURE) ప్రాంతాన్ని ప్రధానంగా మాన్యుఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించాం. ఆ తర్వాత రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (RARE) గా వ్యవసాయం, దానిక అనుబంధ రంగాలను అభివృద్ధి చేయాలని ప్రణాళికలను సిద్ధం చేశాం” అని చెప్పారు.“ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్ 2047 మాస్టర్ ప్లాన్‌ను ఇప్పటికే ఆవిష్కరించుకున్నాం. లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాలు చేపడుతున్నాం. కాలుష్య కోరల నుంచి హైదరాబాద్‌ను కాపాడటానికి మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు నగర సంస్కృతికి అనుసంధానించబోతున్నాం.

నగరంలో కాలుష్య నియంత్రణకు అనేక చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో భాగంగానే ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను ప్రవేశపెడుతున్నాం. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం” అని ముఖ్యమంత్రి చెప్పారు. హైదరాబాద్ నగర తాగునీటి సరఫరా, పట్టణాభివృద్ధి, మూసీ పునరుజ్జీవం తదితర అంశాలపై ప్రభుత్వ ప్రణాళికలను సమావేశంలో ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టాండింగ్ కమిటీకి వివరించారు. నగర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వం స్టాండింగ్ కమిటీకి విజ్ఞప్తి చేసింది.

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయమని స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్‌తో పాటు ఇతర సభ్యులు అభివర్ణించారు. హైదరాబాద్ నగర జీవన స్థితిగతులను మెరుగుపరిచే మూసీ పునరుజ్జీవ తరహా ప్రాజెక్టు దేశంలోనే మొదటిదని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టును చేపట్టడంపై ఈ సందర్భంగా కమిటీ ముఖ్యమంత్రిని అభినందించింది. దీంతో పాటు రాష్ట్రంలో మహిళాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కమిటీ ప్రశంసించింది. అంతకుముందు సమావేశం ప్రారంభంలో స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్‌తో పాటు సభ్యులను ముఖ్యమంత్రి సత్కరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక శక్తిగా ఎదగడానికి అనుగుణంగా సమగ్ర ప్రణాళికలతో రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను స్టాండింగ్ కమిటీ సభ్యులకు అందజేశారు.

## ఓవైసీ సోదరులతో సీఎం దూరంగా ఉండాలి

- **నాసిక్ టీసీఎస్ కేసులో కుట్ర ఉందని ఓవైసీపై రాజాసింగ్ సంచలన ఆరోపణలు..**
- **అరెస్ట్ చేయాలని డిమాండ్**
- **అసదుద్దీన్ ఓవైసీ, ఇంతియాజ్ జలీల్ పాత్రపై అనుమానం వ్యక్తం**



హైదరాబాద్, మే 9 (వెలుతురు):

మహారాష్ట్రలోని నాసిక్ టీసీఎస్ ( కేసులో నిదాఖాన్ అరెస్ట్ వ్యవహారంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కుట్ర వెనుక ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ , మాజీ ఎంపీ ఇంతియాజ్ జలీల్ హస్తం ఉందని ఆయన ఆరోపించారు. వీరిద్దరినీ వెంటనే అరెస్ట్ చేసి విచారించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. దేశ భద్రతకు సంబంధించిన ఇలాంటి అంశాల్లో కఠినంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

మరోవైపు తెలంగాణ రాజకీయాలపై స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజాసింగ్ కీలక సూచన చేశారు. ఒవైసీ సోదరులకు రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని, లేనిపక్షంలో ఆయన రాజకీయ భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరించారు. అలాగే, బీజేపీ నేతలు ఎవరూ కూడా ఒవైసీని రహస్యంగా కలవకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.

## ఉప్పర్‌పల్లి హైదర్‌గూడ డివిజన్‌లో మోదీ బహిరంగ సభ సందడి

- **భారీగా తరలిరావాలని పిలుపు**

రాజేంద్రనగర్ వెలుతురు మే 09:

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల లక్ష్యంగా నేడు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉప్పర్‌పల్లి హైదర్‌గూడ డివిజన్ నాయకులు పిలుపునిచ్చారు.

ముఖ్య అతిథులకు ఆహ్వానం

బిజెపి నాయకులు బొక్క బాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో డివిజన్ వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా డివిజన్‌లోని

- వివిధ కాలనీల ప్రెసిడెంట్లు
- రిటైర్డ్ ఉన్నతాధికారులు
- కుల సంఘాల పెద్దలు

వీరందరినీ కలిసి తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలు, రాష్ట్రానికి వస్తున్న భారీ పెట్టుబడుల గురించి వివరించారు. అనంతరం వారికి VVIP ప్రత్యేక ఆహ్వాన పత్రాలను అందజేసి సభకు ఆహ్వానించారు.

**ప్రచార హోరు**

సభకు సంబంధించిన ప్రచారంలో భాగంగా ఉప్పర్‌పల్లి, హైదర్‌గూడ డివిజన్‌లోని పలు



ప్రధాన కూడళ్లలో మోదీ సభ పోస్టర్లు, బ్యానర్లను ఏర్పాటు చేశారు. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సభ ప్రాముఖ్యతను వివరించారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు**

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు విఠల్ గోనె, శ్రీకాంత్ రెడ్డి, డివిజన్ జనరల్ సెక్రెటరీ పవన్, పలుగుచెరువు నరేందర్, వనపర్తి భూపాల్ ముదిరాజ్, లింగాల రాకేష్, కరుణాకర్ గౌడ్, మనోజ్ ఎర్రోళ్ల, సన్న మనోజ్, నవీన్ కొలిపాక, సాయి మనోజ్, బన్నీ మరియు ఇతర కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముఖ్య గమనిక: నేడు పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ సభ ద్వారా తెలంగాణ భవిష్యత్తుకు మరిన్ని పెట్టుబడులు, అభివృద్ధి పథకాలు అందనున్నాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



కరీంనగర్ వెలుతురు మే 09:

కరీంనగర్ నగరం లో బిఆర్ఎస్ బంద్ ను విజయవంతం చేయడానికి బయలుదేరిన కార్పొరేటర్ గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్ లను అరెస్ట్ చేసిన పోలీస్ లు

## దేశం మొత్తం తిరుగుతా.. మోడీని ఎండగడతా..!

- **వీహెచ్ కీలక ప్రకటన**

హైదరాబాద్, మే 9 (వెలుతురు):

ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనపై ప్రభుత్వ సలహాదారు వీ.హనుమంతరావు కీలక ప్రకటన చేశారు. జనగణనలో భాగంగా బీసీ కులగణననూ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వీహెచ్ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. హైదరాబాద్ అంబర్‌పేటలోని తన నివాసంలో శనివారం ఉదయం పదిన్నర గంటల నుంచి ఆయన దీక్ష మొదలెట్టారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ.. 'జనగణనలో బీసీల కాలం మెన్షన్ చేయాలి. బీసీ జనం పెరుగుతున్నారు.. జనగణన ద్వారా మాకు న్యాయం చేయాలి.



ఎస్సీ, ఎస్టీల న్యాయం చేస్తున్నారు.. బీసీలు మీకు కనబడటం లేదా? అని ప్రశ్నించారు. మోడీకి రెండు లెటర్స్ రాశాము.. వాటికి జవాబు చెప్పాలి. బీసీలపై నిర్ణయం తీసుకున్న తర్వాతే మోడీ తెలంగాణకు రావాలి. బీసీలకు న్యాయం జరగాలి.. ఉద్యోగాలు రావాలి.. మోడీ నిర్ణయం తీసుకునేలా తెలంగాణ బీజేపీ ఎంపీ ఒత్తిడి చేయాలని. దేశాన్ని ముక్కలు చేయాలనే ఉద్దేశంతో బీజేపీ, మతపరంగా ముందుకు వెళ్తోంది. మహిళా రిజర్వేషన్లలోనూ బీసీలకు కోట ఇవ్వలేదు.. దీనిపై మా కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్లో కొట్లాడారు.. తరచూ బీసీని అని చెప్పుకునే మోడీ నా ప్రశ్నలకు సమాధానం చెప్పిన తర్వాతనే తెలంగాణలో అడుగుపెట్టాలి. లేకపోతే దేశం మొత్తం తిరిగి మోడీని, బీజేపీని ఎండగడతా 'అని వీహెచ్ కీలక ప్రకటన చేశారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 09:**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన యాస నర్సిరెడ్డి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం రామన్నపేట పట్టణానికి చెందిన కొమ్ము విజయలక్ష్మి కుమారుడి వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన బంగారుగల్ల శంకరమ్మ కుమారుడి వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఇక రామన్నపేట పట్టణానికి చెందిన కొంగరి జంగయ్య కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆత్మీయంగా మాట్లాడి వారి ఆనందంలో భాగస్వాముల



య్యారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందజేశారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ జయప్రదం చేయండి

- **అధిక సంఖ్యలో బిజెపి శ్రేణులు అభిమానులు కార్యకర్తలు పాల్గొనాలి**
- **బిజెపి జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణగొని శంకరయ్య**

**చౌటుప్పల్ వెలుతురు న్యూస్ మే 09:**

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో పదో తారీఖున జరుగు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన గ్రహ బహిరంగ సభ పురస్కరించుకుని చౌటుప్పల్ మున్సిపాలిటీ నుండి అధిక సంఖ్యలో బిజెపి శ్రేణులు అభిమానులు కార్యకర్తలు పాల్గొనాలని చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించడం





జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణగొని శంకరయ్య పోలోజు శ్రీధర్ బాబు పోలపల్లి ముత్తయ్య ఆలె చిరంజీవి కౌన్సిలర్ బుడ్డ సురేష్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్ సభ మున్సిపల్ ఇంచార్జ్ అన్నపర్తి యాదగిరి కడారి ఐలయ్య గుండెబోయిన బత్తుల రాజశేఖర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీజేపీ అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు ని కలిసి వినతి పత్రం అందజేసిన విశ్వ భక్తి సేవా ప్రచార్ ప్రతినిధులు

హైదరాబాదు , మే 9 (వెలుతురు):

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా తెలంగాణ బీజేపీ అధ్యక్షులు శ్రీ ఎన్. రామచంద్ర రావు ని విశ్వ భక్తి సేవా ప్రచార్ ప్రతినిధులు కలిసి వినతి పత్రం అందజేశారు.

"విశ్వ కళ్యాణార్థం - సర్వే జనాః సుఖినోభవంతు" అనే మహోన్నత సంకల్పంతో దేశ వ్యాప్తంగా ప్రతి శ్రీరామాలయంలో భక్తులచే నిర్వహించనున్న "జై శ్రీరామ్ లక్ష కోటి నామ జప మహాయజ్ఞం" కార్యక్రమానికి ఆశీస్సులు, సహకారం అందించాలని వారు కోరారు. సమాజంలో భక్తి భావం, శాంతి, సేవా తత్వం, మానవతా విలువలు మరింత బలపడేలా ఈ మహాయజ్ఞాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల ఆధ్యాత్మిక చైతన్యానికి దోహదపడే ఈ కార్యక్రమానికి ప్రజలందరూ



భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి ఓం స్వరూప్ గురూజీ, పారువెల్లి దుర్గ భవాని (జర్నలిస్టు), విజయ సంకల్ప ప్రసాద్ (జర్నలిస్టు) తదితరులు పాల్గొన్నారు

# నేటి నుంచే శ్రీ ఉరడమ్మ జాతర మహోత్సవాలు

- **గుంజెటి గ్రామంలో ఐదు రోజుల పాటు కొనసాగనున్న జాతర...**
- **గ్రామ సర్పంచ్, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి....**

జహీరాబాద్ , మే 9 (వెలుతురు):

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధి న్యాల్కల్ మండలంలోని గుంజెటి గ్రామంలో ప్రతి మూడేళ్లకు ఓసారి జరిగే శ్రీ ఉరడమ్మా మాత జాతర ఉత్సవాలు నేటి నుంచే ప్రారంభమై ఐదు రోజుల పాటు కొనసాగానున్నాయని గుంజెటి గ్రామ సర్పంచ్ బొమ్మ దేశెట్టి పాటిల్ తెలిపారు. నేడు ఉదయం 8.30 నిమిషలకు గోపుజా, స్వస్తి పుణ్యహవాచాణం, గణపతి హోమం, 11 న సోమవారం నాడు ఉదయం 8.30 నీ లకు సోమవారం నాడు రుద్ర మహమ్రత్యుంజయ పశుపత హోమం, ఈ నెల 12 న మంగళవారం నాడు 8.30 నీ లకు అమ్మ వారికి అభిషేకం, మహచండి యాగం, ఈ నెల 13 న బుధవారం నాడు అమ్మవారికి అభిషేకం, అమ్మవారికి అలంకరణ, బోనాలు సమర్పిస్తారని, చివరగా ఐదవ దినం అయినా 14 న గురువారం నాడు అమ్మవారికి మహా నైవేద్యలు, భక్తుల మొక్కుల చెల్లింపుల కార్యక్రమంతో జతర ఉత్సవాలు ముగుస్తాయని గ్రామ సర్పంచ్ దేశెట్టి పాటిల్, ఉత్సవ కమిటీ బాద్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. జహిరాబాద్ ప్రాంతం నుంచి వచ్చే వారు నారాయణ్ ఖేడ్, బీదర్ నుంచి వచ్చే వారు న్యాల్కల్ బస్సులలో నేరుగా గుంజెటి గ్రామనికి చేరుకోవచ్చని, మూడేళ్లకు ఓసారి జరిగే జాతర ఉత్సవాల్లో భక్తులు అదికా సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయగలరని జాతర నిర్వాహకులు కోరారు.





# మాజీ మావోయిస్టు మల్లు రాజిరెడ్డితో ఈబీసీ చైర్మన్ వల్లపురెడ్డి భేటీ

హైదరాబాదు వెలుతురు మే 09:

అర్థ శతాబ్దకాలంగా మావోయిస్ట్ సిద్ధాంతాల కోసం, అడవుల్లో పోరాటాలు సాగించిన మాజీ మావోయిస్ట్ అగ్ర నాయకుడు మల్లు రాజిరెడ్డితో ఈబీసీ జేఏసీ చైర్మన్ వల్లపరెడ్డి రవీందర్ రెడ్డి నేడు హైదరాబాదులోని తన నివాసంలో భేటీ అయ్యారు..ఇటీవల రాజిరెడ్డి జనజీవన స్రవంతిలోకి వచ్చారని, ఇదేంతో ఆనందదాయకమని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...

"ఇన్నేళ్లుగా మీరు చేసిన పోరాటాలు, సంపాదించిన అనుభవం, సమాజంపై ఏర్పరుచుకున్న అవగాహన కేవలం అజ్ఞాత జీవితానికే పరిమితం కాకుండా, నేటి యువతకు మార్గదర్శకంగా బాటలు వేయాలని. కాలం మారినా సమాజం కోసం ఆలోచించే వ్యక్తుల విలువ ఎప్పటికీ తగ్గదు" అని అన్నారు. మల్లు రాజిరెడ్డి జీవితంలోని రెండో ఇన్నింగ్స్ శాంతి, గౌరవం, ప్రజా సేవతో కూడిన స్ఫూర్తిదాయకమైన ప్రయాణంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక మార్పు కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో కలిసి పోరాటం చేద్దామని రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి రాజిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించి సత్కరించారు.



# ఘనంగా రుద్రారం ఉప మండల హిందూ సమ్మేళనం...





కరీంనగర్ , మే 9 వెలుతురు న్యూస్

రామడుగు ఖండ లోని రుద్రారం ఉపమండలం (రుద్రారం, రంగశాయిపల్లి, దత్తోజి పేట , కొత్తపల్లె) హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని రుద్రారంలోని స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ప్రాంగణ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన కరీంనగర్ విభాగ్ శారీర ప్రముక్ చమల కిరణ్ జి మాట్లాడుతూ సమాజంలో కులాల పేరుతో పెరుగుతున్న విభజన తో హిందువులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని , హిందూ సమాజం ఐక్యంగా ఉన్నప్పుడే దేశం , ధర్మం సుస్థిరంగా ఉంటుందన్నారు. ఐకమత్యత లేని కారణంగా నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. హిందువులు ఐక్యంగా, సంఘటితశక్తిగా మారాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. మహిళా వక్త గుండ్లపల్లి త్రివేణి, హిందూ ధర్మం ఎంతో గొప్పదని,. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరు దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. హిందూల ఐక్యతను బలోపేతం చేయడమే లక్ష్యంగా హిందూ సమ్మేళనాలు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లు దేశం, ధర్మం, సంస్కృతి , సాంప్రదాయాల పరిరక్షణ కోసం నిరంతరయంగా పని చేసిందన్నారు. నేడు శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పంచ పరివర్తన్ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. సంఘం దేశహితం కోసం ఎల్లవేళలా పనిచేస్తూ ముందు కొనసాగుతుందన్నారు. పంచాంగ కర్త సిద్ధాంతి, ఆధ్యాత్మిక ప్రవర్తనాచార్యులు, శ్రీ జగన్నాథ వేద పాఠశాల వ్యవస్థాపకులు శ్రీ జగన్నాథం విష్ణువర్ధనాచార్యులు మాట్లాడుతూహిందూ ధర్మం ఎంతో పురాతనమైనదని, హిందూ ధర్మం విశిష్టమైన చరిత్ర కలిగి ఉందన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. సనాత ధర్మ పరిరక్షణ మనందరికీ శ్రీరామరక్ష లాంటిదన్నారు. హిందూ సమ్మేళనం సందర్భంగా యజ్ఞం నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల చే నాటికలు, సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి బాధ్యులు, లక్కాడి సందీప్ రెడ్డి, పాకాల రాముడు, కలిగేటి ఎల్లన్న, జనార్ధన్ గౌడ్, యమ కొమురయ్య, మడుపు సత్యనారాయణ చారి, శ్రీనివాస్ రెడ్డి, నారాయణ రెడ్డి, చెన్నూరి శ్రీకాంత్ రెడ్డి, గోపు మహేందర్ రెడ్డి, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలి



- **మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాని భారీ బహిరంగ సభ...**
- **జహీరాబాద్ పట్టణ బీజేపీ అధ్యక్షులు పూల సంతోష్...**

జహీరాబాద్ వెలుతురు మే 09:

"సబ్ కా సాథ్ - సబ్ కా వికాస్" లక్ష్యంతో దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న మహానేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 10వ తేదీన తెలంగాణ రాష్ట్రానికి విచ్చేయనున్నారని బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ తెలిపారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, దేశ పురోగతిపై ప్రధాని కీలక సందేశం ఇవ్వనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మోదీ కి ఘన స్వాగతం పలికేందుకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పూల సంతోష్ పిలుపునిచ్చారు. జహీరాబాద్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, యువత, మహిళలు సభకు హాజరుకానున్నారని తెలిపారు. దేశ అభివృద్ధికి మోదీ నాయకత్వం ఎంతో కీలకమని, తెలంగాణలో కూడా అభివృద్ధి రాజకీయాలకు ప్రజలు మద్దతు ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సభను విజయవంతం చేసి తెలంగాణ ప్రజల తరపున ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలకాలని కోరారు.

## నిమ్జ్ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



- **మౌలిక వసతుల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి....**
- **పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని సదుపాయాల కల్పనపై అధికారులతో సమీకశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**

జహీరాబాద్ వెలుతురు మే 09:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ (నిమ్జ్) పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. అవసరమైన యంత్రాలు, ఎక్విప్‌మెంట్‌ను పెంచి మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు మరియు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. శనివారం జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. వీరారెడ్డి తో కలిసి కలెక్టర్ నిమ్జ్ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్జ్ పరిధిలోని భూముల అభివృద్ధి, భూసేకరణ ప్రక్రియ, పెండింగ్ సమస్యలు, సేకరించిన భూముల ప్రస్తుత స్థితి, భూముల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా చర్చించారు. సమీక్ష సమావేశానికి ముందు కలెక్టర్ నిమ్జ్ భూముల మ్యాప్‌ను పరిశీలించి ఇప్పటి వరకు సేకరించిన భూములు, ఇంకా సేకరించాల్సిన భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిశ్రమల అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి నిమ్జ్ కీలకంగా మారబోతుందని పేర్కొన్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా, డ్రైనేజీ, భద్రతా ఏర్పాట్లు వంటి మౌలిక వసతులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను వేగంగా పరిష్కరించి అభివృద్ధి పనుల్లో మరింత పురోగతి సాధించాలని సూచించారు. అలాగే ఇప్పటికే సేకరించిన భూముల చుట్టూ పూర్తి స్థాయిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను రక్షించే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని, అవసరమైతే అదనపు యంత్రాలు మరియు సిబ్బందిని వినియోగించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో టీజీఐఐసీ జోనల్ మేనేజర్ విఠల్, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, ఆర్డీవో దేవూజ, సంబంధిత మండలాల తహసీల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చలో పరేడ్ గ్రౌండ్

- **ప్రధాని మోదీ సభకు తరలిరండి. విజయవంతం చేయండి..**
- **బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర...**

కరీంనగర్ వెలుతురు మే 09:

కేంద్రంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ,మూడవసారి ప్రధానమంత్రి గా ప్రధాని మోదీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రప్రదమంగా తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కోసం , పరేడ్ గ్రౌండ్లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే జనాగ్రహ సభ కోసం ప్రధాని మోదీ విచ్చేస్తున్న నేపథ్యంలో ప్రజలు, బిజెపి నాయకులు కార్యకర్తలు తరలిరావాలని, సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర కోరారు. శనివారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, యూటి ఎన్నికల్లో బిజెపి, ప్రధాని మోదీ పట్ల ఉన్న నమ్మకం, విశ్వాసంతోనే స్పష్టమైన ఫలితాలు వచ్చాయన్నారు. ముఖ్యంగా అస్సాం, పుదుచ్చేరిలో హ్యాట్రిక్ విజయం సాధించడం, పశ్చిమబెంగాల్లో చారిత్రక విజయాన్ని అందుకోవడం, కేరళలో మూడు సీట్లు గెలుచుకోవడం , ఆయా రాష్ట్రాల్లోబిజెపికి ఓటింగ్ శాతం గణనీయంగా పెరగడం హర్షనీయమన్నారు. ప్రధాని మోదీపాలనే దేశానికి రక్ష అనే భావన ప్రజలందరిలో ఉందని , అందుకే దేశవ్యాప్తంగా ఏ ఎన్నిక జరిగిన బిజెపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఎన్నో దశాబ్దాలుగా పశ్చిమబెంగాల్ దుర్మార్గపు పార్టీల చేతుల్లో , అధికారంలో బంధి అయ్యిందని , నేడు ఆ పార్టీల కబంధహస్తాల నుండి పశ్చిమబెంగాల్ కు విముక్తి లభించి , బిజెపి అధికారంలోకి రావడంతో ప్రజలంతా సంబరాలు చేసుకుంటున్నారన్నారు. పశ్చిమబెంగాల్లో అధర్మం అంతమై ధర్మం గెలిచిందన్నారు. తెలంగాణలో 10 పదేళ్లు బిఆర్ఎస్ అరాచక, దుర్మార్గ పాలన కొనసాగిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో కొనసాగుతుందని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి



కంటే స్వప్రయోజనాలే ముఖ్యంగా గత బి ఆర్ ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పనిచేశాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి బిజెపి కట్టుబడి పనిచేస్తుందన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో , నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో తెలంగాణ అభివృద్ధి కోసం లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. 10 వ తేదీ ఆదివారం రోజున ప్రధాని మోదీ తెలంగాణపర్యటన సందర్భంగా రాష్ట్రంలో దాదాపురూ. 7823 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, దిశా, దశ మార్పు బిజెపి, ప్రధాని మోదీ తోనే సాధ్యమన్నారు. పరేడ్ గ్రౌండ్లో జరిగే ప్రధాని మోదీ సభ తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మారబోతుందన్నారు. మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన అనంతరం అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల కోసం మొట్టమొదటిసారిగా హైదరాబాద్ పర్యటనకు విచ్చేస్తున్న నేపథ్యంలో, అనంతరం పరేడ్ గ్రౌండ్ నిర్వహించనున్న జనాగ్రహ సభను జయ ప్రదం చేయడానికి బిజెపి శ్రేణులు, ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన సందర్భంగా కోరారు.

## పోచమ్మ వాడ ప్రభుత్వ పాఠశాలలో బోరు వేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్..

- **బోర్ వెల్ ను ప్రారంభించిన కార్పొరేటర్ మాసం గణేష్**

కరీంనగర్ వెలుతురు, మే 09:

కరీంనగర్ పట్టణం 39 వ డివిజన్ పోచమ్మ వాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నీటి అవసరాల కోసం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బోరు వేయించారు. శనివారం రోజున బోర్ వెల్ ను స్థానిక కార్పొరేటర్ కార్పొరేటర్ మాసం గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాసం గణేష్ మాట్లాడుతూ పాఠశాలలో నీటి సమస్య ఉందనే విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకు వెళ్ళగానే ఆయన వెంటనే స్పందించి బోర్ మంజూరు చేయించారని తెలిపారు. పాఠశాల అవసరాల కోసం బోర్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. హరీష్, ఉపాధ్యాయులు ఎం. రాజు, అంగన్వాడీ టీచర్ పద్మ, గోనెల రమేష్ ,పాఠశాల సిబ్బంది, విద్యార్థినీలు, విద్యార్థులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవ రెడ్డి

నారాయణఖేడ్ వెలుతురు మే 09:

సంగారెడ్డి జిల్లా : నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారము కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు సాగునీరు సమర్థవంతంగా అందించేందుకు గేట్ల నిర్వహణ, ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులు చేపట్టడం జరిగింది. అలాగే కాలువల పూడికతీత, కంప చెట్లు మరియు జమ్ము తొలగింపు పనులు నిర్వహించి నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగించే చర్యలు తీసుకున్నారు. చెరువు కట్టలపై పెరిగిన కంప చెట్లను తొలగించి చెరువుల భద్రత మరియు నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా చర్యలు చేపట్టారు. అంతకు ముందుగా ఆయకట్ట సమీపంలో ఉన్న శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో గంగమ్మ తల్లి అమ్మవారిని వెంకటాపూర్ సర్పంచ్ గోస్కే సురేష్ కాంగ్రెస్ నాయకులతో కలిసి



దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అదికారీ సుందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,గ్రామ సర్పంచ్ సురేష్, ఉప సర్పంచ్ పురె సాయిలు,గంగయ్య మాజీ సర్పంచ్,ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోదీ సభతో జహీరాబాద్ అభివృద్ధికి కొత్త దిశ

- **మౌలిక వసతుల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి....**
- **పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని సదుపాయాల కల్పనపై అధికారులతో సమీకశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**

జహీరాబాద్ వెలుతురు మే 09:

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ టౌన్ 2 బీజేపీ అధ్యక్షులు బసంత్‌పూర్ రమేష్ రెడ్డి ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రధాని మోదీ పాల్గొంటున్న తొలి భారీ బహిరంగ సభ ఇదేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి బీజేపీ కార్యకర్తలు, యువత, మోదీ అభిమానులు భారీ సంఖ్యలో సభకు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా నిలుస్తుందని, బీజేపీకి మరింత బలం చేకూర్చే కార్యక్రమంగా మారుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్యంగా జహీరాబాద్ ఇండస్ట్రియల్ పార్క్‌తో పాటు రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోదీ వర్చువల్‌గా జాతికి అంకితం చేయనున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్టుల అమలుతో జహీరాబాద్ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోవడంతో పాటు స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమల అభివృద్ధితో ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొస్తున్నాయని తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గం నుంచి ప్రతి బీజేపీ కార్యకర్త, ప్రధాని మోడీ అభిమానులు సభ విజయవంతం కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# మత్స్యకారులకు చంద్రబాబు సర్కార్ కానుక

- వేట నిషేధ కాలంలో మత్స్యకారుల సేవలో పథకం
- మే 19న ఖాతాల్లోకి రూ. 20 వేలు
- లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ. 286 కోట్ల నిధుల జమ.

**అమరావతి వెలుతురు మే 09::**



ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలోని మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. సముద్రంలో చేపల వేట నిషేధ కాలంలో జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలను ఆదుకునేందుకు 'మత్స్యకారుల సేవలో' పథకం కింద ఆర్థిక సాయాన్ని విడుదల చేసేందుకు ముహూర్తం ఖరారు చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, గతంలో ఉన్న రూ. 10 వేల సాయాన్ని రెట్టింపు చేసి రూ. 20 వేలకు పెంచిన ప్రభుత్వం, ఈ ఏడాది కూడా అదే స్థాయిలో లబ్ధిదారులకు నిధులు అందజేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై సమీక్ష నిర్వహించిన సీఎం, మే 19వ తేదీన నేరుగా మత్స్యకారుల బ్యాంకు ఖాతాల్లోకి నిధులు జమ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రభుత్వం సుమారు రూ. 286 కోట్ల నిధులను సిద్ధం చేసింది. ఆంధ్రప్రదేశ్ తూర్పు తీరంలో ఏప్రిల్ 15వ తేదీ అర్ధరాత్రి నుంచి చేపల వేటపై నిషేధం అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. జూన్ 14వ తేదీ వరకు రెండు నెలల పాటు కొనసాగే ఈ నిషేధం వల్ల వేలాది కుటుంబాలు ఆదాయ మార్గాన్ని కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. సాధారణంగా ఈ రెండు నెలల కాలాన్ని మత్స్య సంపద పునరుత్పత్తి (బ్రీడింగ్) సమయంగా పరిగణిస్తారు. చేపల సంతతి వృద్ధి చెందడానికి, సముద్ర వనరులను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఏటా ఈ ఆంక్షలు విధిస్తారు. లోతైన సముద్రంలోకి మెకనైజ్డ్ మరియు మోటరైజ్డ్ బోట్లతో వెళ్లడం వల్ల చేపల గుడ్లు, చిన్న పిల్లలు నశించిపోయే ప్రమాదం ఉన్నందున, పర్యావరణ సమతుల్యత కోసం ఈ నిర్ణయం తీసుకుంటారు. అయితే, వేట సాగించకపోవడం వల్ల మత్స్యకారుల ఆర్థిక పరిస్థితి దెబ్బతినకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ భృతిని అందిస్తోంది. గత ప్రభుత్వం రూ. 10 వేలు మాత్రమే ఇవ్వగా, చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మొత్తాన్ని రూ. 20 వేలకు పెంచడం గమనార్హం. ఈ నిషేధ కాలంలో నిబంధనలను అతిక్రమించి వేటకు వెళ్లే వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఏపీ సముద్ర చేపల నియంత్రణ చట్టం1994 ప్రకారం, ఆంక్షలు ఉల్లంఘించిన వారి బోట్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని మత్స్యశాఖ అధికారులు హెచ్చరించారు. అంతేకాకుండా, నిబంధనలు పాటించని మత్స్యకారులకు భవిష్యత్తులో అందే హైస్పీడ్ డీజిల్ సబ్సిడీ మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా రద్దు చేసే అవకాశం ఉంది. సముద్రంలో అక్రమ వేటను అరికట్టడానికి మత్స్యశాఖ అధికారులు భారత తీర రక్షక దళం (కోస్ట్ గార్డ్)తో కలిసి నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా యంత్రాలతో నడిచే పడవలు సముద్రంలోకి వెళ్లకుండా తీరప్రాంత గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ మత్స్యకారుల్లో అవగాహన కల్పిస్తున్నారు.

గతేడాది ఈ పథకం కింద సుమారు రూ. 258.356 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం, ఈ ఏడాది లబ్ధిదారుల సంఖ్య పెరగడం మరియు అర్హులందరికీ న్యాయం చేయాలనే ఉద్దేశంతో రూ. 286 కోట్లు కేటాయించింది. జిల్లా కలెక్టర్లు ఈ నిధుల పంపిణీకి సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, ఎక్కడా సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాలని సీఎం ఆదేశించారు. మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వేట నిషేధ సమయంలో వారి కుటుంబాలు ఆకలితో అలమటించకుండా ఉండటమే తమ ప్రాధాన్యతని చంద్రబాబు పేర్కొన్నారు. మే 19న జరిగే నిధుల విడుదల కార్యక్రమం మత్స్యకార గ్రామాల్లో కొత్త వెలుగులు నింపుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అర్హులైన ప్రతి మత్స్యకారుడు తన ఆధార్ అనుసంధానమైన బ్యాంకు ఖాతాను సరిచూసుకోవాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మత్స్యకార సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ విడుదల

**హైదరాబాద్ వెలుతురు మే 09::** కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నందుకే తనపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆరోపించారు. శనివారం ఉదయం కందిలోని సంగారెడ్డి సెంట్రల్ జైలు నుంచి విడుదలైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదని, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పూర్తిగా కక్షసాధింపు ధోరణిలో సాగుతోందని క్రిశాంక్ విమర్శించారు. ప్రతిపక్ష నేతలు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని టార్గెట్ చేస్తూ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, దానిని అణిచివేయడానికి ప్రయత్నించడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఆందోళనకరంగా మారిందని క్రిశాంక్ పేర్కొన్నారు. గతంలో హైదరాబాద్‌లో ఏటీఎం వద్ద కాల్పులు జరిపి దొంగలు పారిపోయిన ఘటనను



ఆయన గుర్తు చేశారు. అలాగే కరీంనగర్‌లోని ఓ జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపి నగలు దోచుకెళ్లిన ఘటన కూడా రాష్ట్రంలో భద్రతా పరిస్థితులకు నిదర్శనమన్నారు. సీనియర్ పోలీస్ అధికారులకే రక్షణ లేకుండా పోయిందని ఆయన వ్యాఖ్యానించారు. సీపీ సుమతికి అర్ధరాత్రి సమయంలో రక్షణ లేకుండా పోయిందని, ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల క్వార్టర్స్‌లోనే భద్రత లోపిస్తోందని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో సాధారణ ప్రజల భద్రత ఎలా ఉంటుందో ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై దృష్టి పెట్టడం మానేసి రాష్ట్ర శాంతిభద్రతలపై దృష్టి సారించాలని క్రిశాంక్ హితవుపలికారు. నేరాల నియంత్రణ, ప్రజల భద్రత అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మీడియా ప్రతినిధులతో మాట్లాడినా ఎందుకు మాట్లాడారని ప్రశ్నిస్తున్నారని క్రిశాంక్ తెలిపారు. ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అభిప్రాయ స్వేచ్ఛను అణచివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అలాగే తమ ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారన్న అనుమానం ఉందని క్రిశాంక్ ఆరోపించారు. వైఫై హ్యాకింగ్ కూడా జరుగుతోందని అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే వారిని పర్యవేక్షిస్తున్నారన్న భావన కలుగుతోందన్నారు. ప్రస్తుతం క్రిశాంక్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం మరింత ముదురుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి.

# నేడు ఐఓసీఎల్ మల్కాపూర్ టెర్మినల్ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేయనున్న ప్రధాని మోదీ

**హైదరాబాద్, మే 9 (వెలుతురు):** కేంద్ర పెట్రోలియం, సహజ వాయు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో నిర్మితమైన ఇండియన్ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) మల్కాపూర్ టెర్మినల్ ప్రాజెక్ట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం జాతికి అంకితం చేయనున్నారు. హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. కాగా ఈ టెర్మినల్ ప్రారంభంతో తెలంగాణలో ఇంధన నిల్వలు, సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కానున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాలకు పెట్రోలియం ఉత్పత్తుల సరఫరా వేగవంతం



కావడంతో పాటు రవాణా ఖర్చులు తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీలపై సీబీఐ దాడులు

- బ్యాంకు నిధుల మళ్లింపు కేసుల్లో కీలక పత్రాలు స్వాధీనం
- రిలయన్స్ టెలికాం, కమర్షియల్ ఫైనాన్స్, హోమ్ ఫైనాన్స్‌పై దర్యాప్తు వేగం
- రూ.27,337 కోట్ల నష్టం ఆరోపణలతో మొత్తం ఏడు కేసులు నమోదు
- సుప్రీంకోర్టు పర్యవేక్షణలో కొనసాగుతున్న విచారణ

**హైదరాబద్, మే 9(వెలుతురు):** ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ధీరుభాయ్ అంబానీ గ్రూప్‌కు చెందిన పలు కంపెనీలపై సీబీఐ దర్యాప్తు మరింత వేగం అందుకుంది. రిలయన్స్ టెలికాం, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ సంస్థలకు



సంబంధించిన మూడు కేసుల్లో భాగంగా, ముంబైలోని 17 ప్రాంతాల్లో శనివారం సోదాలు నిర్వహించినట్లు సీబీఐ వెల్లడించింది. కంపెనీల డైరెక్టర్ల నివాసాలతో పాటు, బ్యాంకు నిధులను మళ్లించడానికి ఉపయోగించినట్లు అనుమానిస్తున్న మధ్యవర్తిత్వ కంపెనీల కార్యాలయాలపై కూడా ఈ దాడులు జరిగాయి. సీబీఐ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ముంబై ప్రత్యేక కోర్టు జారీ చేసిన సెర్చ్ వారెంట్ల ఆధారంగా ఈ సోదాలు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఒకే చిరునామా నుంచి అనేక మధ్యవర్తిత్వం వహించిన కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని సీబీఐ పేర్కొంది. ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఎల్ఐసీ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా, గత కొన్ని నెలల్లో అనిల్ అంబానీ గ్రూప్‌పై మొత్తం ఏడు కేసులు నమోదు కాగా, ఈ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తం నష్టం రూ.27,337 కోట్లుగా అంచనా. ఇప్పటికే రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు చెందిన ఇద్దరు సీనియర్ అధికారులు అరెస్టు కావడం ఈ కేసుకు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. గ్రూప్ బ్యాంకింగ్ కార్యకలాపాలను పర్యవేక్షించిన జాయింట్ ప్రెసిడెంట్ డి. విశ్వనాథ్, అలాగే వైస్ ప్రెసిడెంట్ అనిల్ కల్యాలను ఏప్రిల్‌లో సీబీఐ అరెస్టు చేసింది. ప్రస్తుతం వారు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. అనిల్ అంబానీ గ్రూప్‌కు సంబంధించిన ఈ కేసుల దర్యాప్తును సుప్రీంకోర్టు పర్యవేక్షిస్తోందని సీబీఐ వెల్లడించింది.

# పంట మార్పిడికి ఇదే సరైన సమయం

- పంటల మార్పిడిపై మంత్రి కి నివేదిక అందజేసిన రైతు కమిషన్ చైర్మన్, సభ్యులు
- కేంద్ర విత్తనచట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది
- యూరియా సరఫరాలలో వేగం పెంచేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశం

**హైదరాబాద్ వెలుతురు మే 09:**



రాష్ట్రంలో పంట మార్పిడి అవశ్యకత పై వ్యవసాయశాఖ కమిషన్ రూపొందించిన నివేదికను మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి రైతు కమిషన్ చైర్మన్ కొదండ రెడ్డి, సభ్యులు శనివారం సచివాలయంలో అందచేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం రైతులు ప్రధానంగా వరి, పత్తి పంటలపై ఆధారపడుతున్న నేపథ్యంలో, ఉద్యాన పంటలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనె గింజల పంటల సాగును ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై వ్యవసాయ కమిషన్ సమగ్ర నివేదిక రూపొందించింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి సుమారు 1.30 కోట్ల ఎకరాల్లో వరి సాగు జరుగుతోందని, వచ్చే మూడు సంవత్సరాల్లో అందులో కనీసం 13 లక్షల ఎకరాలను ఉద్యాన పంటలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, ఆయిల్‌సీడ్స్ సాగుకు మళ్లించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు.

పంట మార్పిడిలో మార్కెట్ లో డిమాండ్ ఉండే పంటలు సూచిస్తే రైతులకు గిట్టుబాటు ధర లభించే అవకాశం వుంది కనుక అటువంటి పంటలు మరియు దేశ ప్రాంత అవసరాలు దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక చెయ్యాలని మంత్రి సూచించారు. అదేవిధంగా ఈ సంవత్సరంలో 45 వేల ఎకరాలలో కొత్తగా ఆయిల్ పామ్ సాగును తీసుకురాగా.. వచ్చే సంవత్సరంలో 1 లక్ష ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేసేలా ప్రణాళిక తయారుచేసి, దానిని సాధించాలని అన్నారు. కేంద్రం తయారుచేసిన విత్తనచట్టంలో కూడా మార్పులు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ చట్టంలో నకిలీ విత్తనాల వలన రైతులు నష్టపోతే, రైతులకు చెల్లించాల్సిన పరిహారం విషయంలో ఎలాంటి స్పష్టత లేదన్నారు. విత్తన నియంత్రణలో కేంద్రంతో పాటు రాష్ట్రాలకు కూడా సముచిత అధికారాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వచ్చే ఖరీఫ్ సీజన్ కి సంబంధించి జూన్ మొదటి వారంలో నాట్లు వేసే అవకాశాలు ఉన్నందున, మే నెలాఖరు వరకు రాష్ట్రంలో తగినంత యూరియా బఫర్ నిల్వలు సిద్ధంగా ఉంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రానికి కేటాయించిన యూరియా కేటాయింపులకు అనుగుణంగా కేంద్రం సరఫరా చేసేలా కేంద్ర అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నేరుగా కేంద్ర అధికారులను కలిసి, యూరియా సరఫరాలో జాప్యం జరగకుండా చూసేలా కోరాలని మంత్రి సూచించారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే యూరియాలో తెలంగాణ రాష్ట్రానికి 90 శాతం కేటాయించి, సరఫరా చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని మంత్రి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మీన్ బాషా, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, ఇతర వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానంపై సినిమా

- 'ఒక యోధుని ప్రజాపాలన' అనే పేరుతో విడుదల
- హైదరాబాద్‌లో ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రత్యేక ప్రదర్శనకు ఏర్పాట్లు

**హైదరాబాద్ , మే 8(వెలుతురు):**



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాజకీయ ప్రయాణం, ఆయన నేతృత్వంలోని ప్రజాపాలన ఇతివృత్తంగా తెరకెక్కిన "ఒక యోధుని ప్రజాపాలన" పూర్తి స్థాయి చిత్రం నేడు విడుదలైంది. మే 9వ తేదీన సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్ (స్క్రీన్1)లో ఈ చిత్ర ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, మాటలు అందిస్తూ గిరి నల్ల దర్శకత్వం వహించారు. కార్తీక్ కొడకండ్ల సంగీతాన్ని అందించగా, అలోషియస్ జేవియర్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. సీఆర్ కుమార్ సహ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ నేరెవెట్ల కోదండరామ రెడ్డి, అనంత్ నకిరేకంటి ప్రత్యేక సహకారం అందించారు.

**ప్రజా సమస్యలే ఇతివృత్తంగా..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటంతో పాటు సామాన్య ప్రజలు, రైతులు, విద్యార్థులు, వృద్ధుల ఛాయాచిత్రాలతో కూడిన ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని కలిగిస్తోంది. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ఒక నాయకుడిగా రేవంత్ రెడ్డి ఎదిగిన తీరును ఈ చిత్రంలో కళ్లకు కట్టినట్లు చూపించనున్నట్లు సమాచారం. ప్రజాపాలనలో ముఖ్యమంత్రి ముద్రను, ఆయన పోరాట పటిమను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ చిత్రం రాజకీయ మరియు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ఈనెల 11 వ తేదీ నుండి విద్యా వారోత్సవాలు

**హైదరాబాద్ వెలుతురు మే 09:**




99 రోజుల ప్రజా పాలన్ ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుండి నిర్వహించేంచే విద్యా శాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విద్యా వారోత్సవాల నిర్వహణపై సంబంధిత ఉన్నతాధికారులతో కలసి జిల్లా కలెక్టర్లతో నేడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో సి ఎస్ మాట్లాడుతూ ఈ నెల 11 న ఎల్ బి స్టేడియంలో నిర్వహించనున్న విద్యావారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు భారి సంఖ్యలో హాజరయ్యేలా కలెక్టర్లు చొరవతీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు . విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టే వారోత్సవాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను , రోజువారీ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్లకు విద్యాశాఖ ఉన్నతాధికారులు వివరించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించిన పురోగతి, పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లు, జనాభా స్వీయ గణన కు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సి ఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా , కళాశాల విద్యా శాఖ కమీషనర్ దేవసేన, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ , పౌర సరఫరాల శాఖ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కొడుకుపై హనీట్రాప్ అస్త్రం

**కరీంనగర్ వెలుతురు మే 09:**

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమారుడిని లక్ష్యంగా చేసుకొని జరిగిన హనీట్రాప్ మరియు ఎక్స్టార్షన్ (వసూళ్ల) ప్రయత్నం ఇప్పుడు సంచలనంగా మారింది. ఈ వ్యవహారానికి సంబంధించిన ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి, "కోర్టు" సినిమా కథను ఆదర్శంగా తీసుకు లేని "పోక్సో" ఆపాదించి కేంద్ర మంత్రి కొడుకును బ్లాక్ మెయిల్ చేసే కుట్ర బయట పడింది. ఒక మహిళ తన కూతురిని అడ్డుపెట్టుకొని బండి సంజయ్ కుమారుడిని హనీట్రాప్‌లోకి దించే ప్రయత్నం చేసింది. పక్కా పథకం ప్రకారం వ్యవహరించిన సదరు మహిళ, ఆ తర్వాత భారీగా డబ్బులు డిమాండ్ చేస్తూ బ్లాక్‌మెయిల్‌కు దిగింది. ఈ వేధింపులు మరియు బెదిరింపులు ఎక్కువవడంతో, బండి సంజయ్ కుమారుడు సదరు మహిళపై కరీంనగర్‌లో ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు రెండు నుండి మూడు కోట్ల రూపాయలు



వసూలు చేయాలని (Extortion), తనను లొంగదీసుకోవాలని చూస్తున్నారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు మహిళ తన కుమార్తె వయస్సును తప్పుగా చూపిస్తూ ఈ కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తోంది. మైనర్ అమ్మాయిని వేధించారని "పోక్సో" కేసు పెడతా అంటూ మీడియా ద్వారా రచ్చ చేస్తూ భయాందోళనకు గురిచేసే ప్రయత్నం చేస్తోంది. డబ్బులు ఆశించిన మేరకు రాకపోవడంతో, సదరు మహిళ మీడియాను ఆశ్రయించి ఈ వ్యవహారాన్ని వివాదాస్పదం చేస్తోంది. కేవలం రాజ



కీయంగా మరియు ఆర్థికంగా ప్రయోజనం పొందేందుకే ఈ హనీట్రాప్ డ్రామా ఆడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రస్తుతం ఈ వ్యవహారం పోలీసుల దర్యాప్తులో ఉంది. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు ఈ "చలాకీ" మహిళా కార్యకలాపాలపై మరియు గతంలో ఆమె ఇలాంటి నేరాలకు పాల్పడిందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.


జన నాయకుడు ప్రధాని
శ్రీ నరేంద్ర మోదీ గారికి
ఘన స్వాగతం
ఛలో పరేడ్ గ్రౌండ్స్
బహిరంగ సభ
మే 10, 2026 | మ. 3 గం.లకు | పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్
Nagha Parimalaa
Ex State Vice President, Mahila Morcha Telangana

# ఇన్‌హేలర్లపై అపోహలొద్దు!



'ఆస్థమా (ఉబ్బసం) బాధితులందరికీ ఊపిరితిత్తుల్లో వాపుప్రక్రియను తగ్గించే ఇన్‌హేలర్లు అందుబాటులో ఉంచాలి. ఇది ఇంకా తక్షణావసరమే' వరల్డ్ ఆస్థమా డే ఇస్తున్న నినాదమిది. అవును ఆస్థమా ఉద్ధృతమైనప్పుడే కాదు, దాన్ని అదుపులో ఉంచటానికీ ఇన్‌హేలర్ మందులు వాడుకోవటం చాలా ముఖ్యం. అయినా కూడా మనదగ్గర ఇన్‌హేలర్ల మీద బోలెడన్ని భయాలు, సందేహాలు, అపోహలు నెలకొని ఉండటం పెద్ద అడ్డంకిగా నిలుస్తోంది. గోటితో పోయే దాన్ని పెద్ద సమస్యగా పరిణమించేలా చేస్తోంది.

ఉబ్బసం (ఆస్థమా) దీర్ఘకాల సమస్య. దుమ్ము, ధూళి, పుప్పొడి వంటి అలర్జీ కారకాలకు గాలి గొట్టాలు అతిగా స్పందించటం దీనికి మూలం. దీంతో వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) తలెత్తి గాలిగొట్టాల గోడలు ఉబ్బి, లోపలి మార్గం సన్నబడుతుంది. మరోవైపు జిగురుద్రవం ఉత్పత్తి ఎక్కువై, లోపలే చిక్కుకుంటుంది. ఫలితంగా శ్వాస కష్టమైపోతుంది. దగ్గు, ఆయాసం, పిల్లికూతల వంటి లక్షణాలు మొదలవుతాయి. కొందరిలో ఇవి కొద్దిసేపే ఉండొచ్చు. ఒకట్రెండు లక్షణాలే ఉండొచ్చు. కొందరికి ప్రత్యేకించి కొన్ని సమయాల్లోనే తలెత్తొచ్చు. ఎప్పుడెలా మొదలైనా గానీ తీవ్ర అసౌకర్యం కలిగిస్తాయి. అయితే ఇప్పుడు ఆస్థమాకు భయపడాల్సిన పనిలేదు. దీని నియంత్రణకు మంచి చికిత్సలున్నాయి. ముఖ్యంగా నోటి ద్వారా పీల్చుకునే ఇన్‌హేలర్ మందులు ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో రెండు రకాలుంటాయి. 1. బ్రాంకోడైలేటర్ (రిలీవర్). ఇది ఉన్నట్టుండి ఆస్థమా ఉద్ధృతం కాకుండా చూస్తుంది. లక్షణాలు సత్వరం ఉపశమించటానికి తోడ్పడుతుంది. 2. కార్టికోస్టెరాయిడ్ (కంట్రోలర్). ఇది వాపు ప్రక్రియను అదుపులో పెడుతూ ఆస్థమాను దీర్ఘకాలం నియంత్రణలో ఉంచుతుంది. ఈ మందులు నేరుగా ఊపిరితిత్తుల్లోకి వెళ్లి, సమస్య ఉన్న చోటే పనిచేస్తాయి. అందువల్ల తక్కువ మోతాదు మందుతోనే ఎక్కువ ప్రయోజనం లభిస్తుంది. వీటిని వాడుకోవటం ద్వారా రోజువారీ పనులు హాయిగా, ఆనందంగా చేసుకోవచ్చు. అందువల్ల ఇన్‌హేలర్ల మీద అవగాహన పెంచుకొని.. అపోహలు, భయాలను తొలగించుకోవటం చాలా ముఖ్యం.

ఇన్‌హేలర్లు చివరి, తీవ్ర దశలోనే వాడతారనేది కొందరి అపోహ. ఇది నిజం కాదు. జబ్బు నిర్ధారణ అయినప్పటి నుంచే వీటి వాడకం మొదలెట్టాలి. ఆస్థమా ముదరక ముందే వీటిని వాడటం ఆరంభిస్తే మున్ముందు ఊపిరితిత్తులు దెబ్బతినకుండా కాపాడుకోవచ్చు. అదే పనిగా వాడితే ఇన్‌హేలర్లు అలవాటవుతాయనేది మరొక అపోహ. ఇవి మత్తు పదార్థాలు కావు. మందులను ఊపిరితిత్తుల్లోకి నేరుగా చేరవేసే సాధనాలు మాత్రమే. ఆస్థమా అనేది అధిక రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక సమస్య. దీని నియంత్రణ కోసం మందు వాడటమంటే అది అలవడటం కాదు. ఆరోగ్యాన్ని కాపాడుకోవటం.

- ఇన్‌హేలర్లతో దుష్ప్రభావాలు ఎక్కువనేది మరికొందరి భయం. నిజానికి మాత్రల కన్నా ఇన్‌హేలర్లే సురక్షితం. మనం వేసుకునే మాత్రలోని మందు రక్తంలో కలిసి శరీరమంతా చేరుతుంది. కానీ ఇన్‌హేలర్ ద్వారా పీల్చుకునే మందు నేరుగా ఊపిరితిత్తుల్లోకే వెళ్తుంది. మాత్రలతో పోలిస్తే వీటిల్లో మందు మోతాదు చాలా తక్కువ. ఇన్‌హేలర్ రూపంలో 200 మైక్రోగ్రాముల మోతాదులోనే మందు తీసుకుంటారు. ఇది ఊపిరితిత్తుల్లోకి వెళ్లి, అక్కడే పనిచేస్తుంది. అక్కడి నుంచే శ్వాస ద్వారా బయటకు వస్తుంది. రక్తంలో కలవదు. కాబట్టి సురక్షితం. ఎలాంటి అనర్థాలూ ఉండవు.
- ఎక్కువ ఖర్చవుతుందనేది ఇంకొందరి అభిప్రాయం. ఆస్థమా నియంత్రణలో లేకపోవటం వల్ల ఒకసారి ఆసుపత్రిలో చేరి, చికిత్స తీసుకోవటానికయ్యే ఖర్చుతో పది సంవత్సరాలకు సరిపడా ఇన్‌హేలర్ మందులు కొనుక్కోవచ్చు. వీటికయ్యే ఖర్చును ఆరోగ్యం కోసమేనని భావించాలి.
- స్టెరాయిడ్ మందులతో పిల్లల్లో ఎదుగుదల తగ్గుతుందని కొందరు భయపడుతుంటారు. ఇది తగదు. డాక్టర్లు సూచించిన మోతాదుల్లో వాడితే ఎదుగుదలకు ఎలాంటి ఇబ్బందీ ఉండదు. నిజానికి ఆస్థమా నియంత్రణలో లేకపోతేనే పిల్లలు తరచూ అనారోగ్యానికి గురై ఎదుగుదల కుంటుపడుతుందని గుర్తించాలి.
- పిల్లల్లో ఆస్థమా పెద్దయ్యాక అదే తగ్గుతుందని, ఇన్‌హేలర్లు దండగని కొందరు భావిస్తుంటారు. ఇది పెద్ద అపోహ. పరిసరాల్లో అలర్జీ కారకాలు, వీటికి ఎంతవరకు గురవుతున్నామనే దాన్ని బట్టి ఆస్థమా దాడి చేయటం ఆధారపడి ఉంటుంది. కొందరు పిల్లల్లో లక్షణాలు క్రమంగా తగ్గుముఖం పట్టినా నయమైనట్టు కాదు. వయసుతో పాటు ఊపిరితిత్తులు పెరగటం వల్ల జబ్బు తీవ్రత తగ్గుతుండొచ్చు గానీ పూర్తిగా పోయిందనుకోవటం తగదు.
- ఇన్‌హేలర్లలో ఉండే స్టెరాయిడ్లు ప్రమాదకరమన్నది మరికొందరి భయం. వీటిల్లో వాడేవి కార్టికోస్టెరాయిడ్లు. అంటే ఇవి మన శరీరంలో సహజంగా ఉత్పత్తయ్యే హార్మోన్ల వంటివన్నమాట. క్రీడాకారులు వాడే అనబాలిక్ స్టెరాయిడ్లకూ వీటికీ అసలు సంబంధమే లేదు. ఊపిరితిత్తుల్లో వాపును తగ్గించటానికివి అత్యంత సురక్షితమైనవి.
- ఇన్‌హేలర్ల కన్నా నెబ్యులైజర్లు మెరుగైనవని కొందరు భావిస్తుంటారు. కానీ ఇన్‌హేలర్లను సరైన పద్ధతిలో వాడితే నెబ్యులైజర్‌తో సమానంగా పనిచేస్తుంది. ఇన్‌హేలర్ వాడకం తేలిక. దీన్ని వెంట ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. శ్వాస తీసుకోవటం చాలా కష్టంగా ఉండి, ఇన్‌హేలర్‌ను వాడలేని స్థితిలో ఉంటేనే డాక్టర్లు నెబ్యులైజర్‌ను సూచిస్తారు.
- ఆస్థమా గలవారు వ్యాయామం చేయకూడదనేది మరో అపోహ. నిజానికి ఆస్థమా అదుపులో ఉంటే ఆటల పోటీల్లోనూ పాల్గొనొచ్చు. ఎంతోమంది క్రీడాకారులు ఆస్థమా ఉండి కూడా ఇన్‌హేలర్లు వాడుతూ ఒలింపిక్ ఛాంపియన్లుగా అవతరించారు. వ్యాయామంతో ఊపిరితిత్తుల సామర్థ్యం ఇనుమడిస్తుంది. ఒకవేళ ఎవరికైనా వ్యాయామం చేయటం మూలంగా ఆస్థమా వస్తున్నట్టయితే ముందు ఇన్‌హేలర్ వాడుకొని, వ్యాయామం మొదలెట్టాలి.

# ముల్లంగి ఆకుతో పచ్చడి



మనలో చాలామంది ముల్లంగి దుంపలు కొన్నప్పుడు.. వాటి ఆకులను అక్కడే పడేస్తారు. నిజానికి ముల్లంగి ఆకుతో పచ్చడి చేస్తే వహ్వా అనిపిస్తుంది..

**ఈ పచ్చడి కోసం..**

ముల్లంగి ఆకుల తరుగు రెండు కప్పులు, ఉల్లిపాయ ఒకటి,
పచ్చిమిర్చి మూడు,
వెల్లుల్లి రెబ్బలు నాలుగు,
నువ్వులు రెండు టేబుల్ స్పూన్లు,
శనగ, మినపప్పులు స్పూన్ చొప్పున,
చింతపండు నిమ్మకాయంత,
ఉప్పు రుచికి తగినంత,
నూనె మూడు స్పూన్లు

**తాలింపు:**

ఆవాలు,
శనగ, మినపప్పులు, జీలకర్ర అర స్పూన్ చొప్పున,
ఎండు మిర్చి ఒకటి,
కరివేపాకు రెండు రెబ్బలు,
ఇంగువ పావు స్పూన్

**తయారు విధానం:**

ముల్లంగి ఆకులను బాగా కడిగి సన్నగా తరగాలి. కడాయిలో నువ్వులు, శనగ, మినప్పప్పులను వేయించి గిన్నెలోకి తీయాలి. అదే కడాయిలో సగం నూనె వేసి ముల్లంగి ఆకును వేయించాలి. అది కొంత వేగాక.. ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు జోడించి మెత్తగా అయ్యేవరకు వేయించాలి. అందులో కడిగిన చింతపండు జతచేసి స్టవ్ ఆఫ్ చేయాలి. చల్లారిన తర్వాత ఉప్పు, నువ్వులు, శనగ, మినపప్పులు, 2 వెల్లుల్లి రెబ్బలు జోడించి గ్రైండ్ చేయాలి. ఇప్పుడు చిన్న ప్యాన్‌లో మిగిలిన నూనె వేడిచేసి.. ఆవాలు, శనగ, మినప్పప్పులు, జీలకర్ర, ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువ ఒక్కొక్కటిగా వేయాలి. చక్కగా వేగి మంచి వాసన వస్తుండగా సెగ తీసేసి.. ఈ తాలింపును పచ్చడిలో కలపాలి. ఇదెంతో ఆరోగ్యకరం. వేడి అన్నంలో కాస్త నెయ్యి జోడించి తింటే సూపర్‌గా ఉంటుందీ పచ్చడి. ఇడ్లీ, దోశల్లోకి కూడా బాగుంటుంది.

# ఆరోగ్యానికో వాచ్



యాపిల్ వాచ్ కేవలం అడుగులు లెక్కించటానికి, గంటకోసారి కుర్చీలోంచి లేచేలా సూచించటానికి మాత్రమే కాదు. సరిగ్గా వాడుకుంటే ఆరోగ్య చిత్రాన్ని సమగ్రంగా కళ్లకు కడుతుంది. వాచ్‌లోని ఫీచర్ల గొప్పతనం అలాంటిది. వీటిల్లో కొన్నింటి గురించి తెలుసుకుందాం.

**నిద్ర తీరుతెన్నులు:** చాలామంది బాగానే నిద్రిస్తున్నామని అనుకుంటుంటారు. కానీ డేటాను చూస్తే తెలుస్తుంది అదెంత నిజమో. యాపిల్ వాచ్‌ను చేతికి ధరించి పడుకుంటే దీనిలోని స్లీప్ యాప్ రంగంలోకి దిగుతుంది. ఎంతసేపు నిద్రిస్తున్నారు? ఎంత గాఢంగా నిద్రిస్తున్నారు? అనే వాటిని పసిగట్టి డేటా రూపంలో అందిస్తుంది. స్లీప్ షెడ్యూల్, లక్ష్యాన్ని సెట్ చేసుకుంటే ఇటీవలి కాలంలో నిద్ర తీరుతెన్నులను తేలికగా సమీక్షించుకోవచ్చు. నిద్ర తీరుతెన్నులనూ ఇది తెలియజేస్తుంది. ఆలస్యంగా పడుకోవటం, మానసిక ఒత్తిడి వంటివి నిద్ర డేటాలో కనిపిస్తాయి. యాపిల్ వాచ్ బేస్‌లైన్‌ను అనుసరిస్తుంది. అందువల్ల ఊహించి చెప్పటం కన్నా మార్పులను స్పష్టంగా చూపిస్తుంది.

**గుండె మీద కన్ను:** యాపిల్ వాచ్‌లో యూజర్లను బాగా ఆకట్టుకునేవి గుండె ఆరోగ్యాన్ని పసిగట్టే ఫీచర్లు. గుండె వేగం అసాధారణంగా పెరిగినా, తగ్గినా నోటిఫికేషన్స్ పంపిస్తుంది. ఇవి గుండె లయ తప్పటానికి (ఏట్రియల్ ఫిబ్రిలేషన్) సంకేతాలు కావొచ్చు. ఒకవేళ అప్పటికే ఏట్రియల్ ఫిబ్రిలేషన్ గలవారికైతే ఎప్పుడెప్పుడు గుండె లయ తప్పుతుందో కచ్చితంగా చూపిస్తుంది. మీ గుండె పని చేస్తున్న తీరును గమనిస్తూ అదేపనిగా ఏవైనా తేడాలు కనిపిస్తుంటే వెంటనే అప్రమత్తం చేస్తుంది. గుండె సామర్థ్యం తగ్గుతున్నట్టయితే ఆ విషయాన్ని చెబుతుంది.

**ఆరోగ్య సంకేతాలు:** వైటల్స్ యాప్ అత్యంత శక్తిమంతమైంది. వాచ్‌ను ధరించి పడుకుంటే రాత్రంతా నిద్ర, గుండె వేగం, శ్వాస వేగం, మణికట్టు వద్ద ఉష్ణోగ్రతలో వ్యత్యాసాలు, రక్తంలో ఆక్సిజన్ మోతాదుల వంటి వాటిని గమనిస్తూ వస్తుంది. క్రమంగా ఇవి ఎంత మోతాదుల్లో ఉంటున్నాయో కనిపెడుతుంది. వీటిల్లో చాలా మార్పులు వస్తున్నట్టయితే, వాటన్నింటినీ క్రోడీకరించుకొని నోటిఫికేషన్ రూపంలో చెబుతుంది. జబ్బులు, మందులు, ఇతర అంశాలేవైనా దీనికి కారణమవు తున్నాయేమో వివరిస్తుంది. ఇదేమీ జబ్బులను నిర్ధారించదు గానీ 'ఇది మామూలుగా లేదు' అని హెచ్చరిస్తుంది.

**గతి తప్పకుండా:** ఆరోగ్యమనేది కేవలం శారీరక లెక్కలకు సంబంధించింది కాదు. మన అభిరుచులు, అలవాట్లూ ఇందులో పాలు పంచుకుంటాయి. రోజువారీ పనుల హడావిడిలో తరచూ మరచిపోయే రోజువారీ అలవాట్లనూ యాపిల్ వాచ్ గమనిస్తుంది. ఐఫోన్‌లోని హెల్త్ యాప్‌లో యాడ్ చేసుకున్న మందుల జాబితాను వాచ్ కనిపెడుతుంది. ఎప్పుడెప్పుడు ఏయే మందులు వేసుకోవాలో గుర్తుచేస్తుంది. ఇక మైండ్‌ఫుల్‌నెస్ యాప్‌లోని స్టేట్ ఆఫ్ మైండ్ ఫీచర్ భావోద్వేగాలను ట్రాక్ చేస్తుంటుంది. మూడ్, భావాలు ఎప్పుడెలా మారుతున్నాయో వివరిస్తుంది.

**వ్యక్తులకు తగినట్టుగా:** యాపిల్ వాచ్ హెల్త్ ఫీచర్లు అందరికీ ఒకేలా ఉండవు. ఉదాహరణకు సైకిల్ ట్రాకింగ్ ఫీచర్‌తో మహిళలు నెలసరి డేటాను చూసుకోవచ్చు. ఎప్పుడు నెలసరి వస్తుందో, గర్భధారణకు అనువైన సమయమేంటో తెలుసుకోవచ్చు. కొన్ని వాచ్ మోడళ్లలో గుండె వేగం, మణికట్టు వద్ద ఉష్ణోగ్రత ద్వారా వీటిని మరింత మెరుగుపరిచారు కూడా. ఫలదీకరణ ఎప్పుడు జరిగే అవకాశముందో కూడా తెలుపగలదు. పరిసరాల్లో చప్పుళ్లు పెరిగితే హెచ్చరించటం, చేతులు కడుక్కోవాలని సూచించటం వంటివీ చేస్తుంది. శ్వాస తీసుకోవటంలో ఆటంకాలు ఎదురవుతుంటే అవి సమస్యలుగా మారకముందే హెచ్చరిస్తుంది.






Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7231/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com